# ఆర్టిఐ RTI EXPRESS ఎక్స్ ప్రెస్

తెలుగుదిన/మాసపత్రిక

* RNI. APTEL/2018/76797
* RNI. APTEL/2019/15838
www.rtiexpressnews.com



విలేకరులు కావలెను

ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ దినపత్రిక & న్యూస్ ఛానల్ లో ఆంధ్ర మరియు తెలంగాణ ప్రాంతాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను

అర్హత: నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి.

సంప్రదించండి

7668886666



సంపుటి : 04 సంచిక : 330 చీఫ్ ఎడిటర్ : కొట్లపల్లి బాబా పేజీలు : 8, వెల రూ. 5, /- శనివారం -11 - జనవరి - 2025




## ఢిల్లీలో పాతికేళ్లుగా బీజేపీకి అధికారం దక్కలేదు...

అందుకే ద్వేషం పెంచుకుంది: కేజ్రీవాల్

ఢిల్లీని బీజేపీ నేర రాజధానిగా మారుస్తోందని ఆగ్రహం

దొంగతనాలు, చైన్ స్నాచింగ్, గ్యాంగ్ వార్‌లు నిత్యకృత్యమయ్యాయని ఆగ్రహం

మహిళలు బయటకు రావాలంటే భయపడుతున్నారన్న కేజ్రీవాల్



## పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరు

2023లో వీరసావర్కర్‌ను ఉద్దేశించి లండన్‌లో రాహుల్ గాంధీ వ్యాఖ్యలు

పరువు నష్టం కేసు వేసిన సావర్కర్ మనవడు సత్యకి సావర్కర్



## తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ

- రెండు ఉపాధ్యాయ, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల ప్రకటన
- ఉపాధ్యాయ స్థానాలకు సర్వోత్తమ్ రెడ్డి, మల్కా కొమురయ్య పేర్ల ప్రకటన
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి పేరు ప్రకటన



## హరీశ్ రావును 28వ తేదీ వరకు అరెస్ట్ చేయవద్దు.

పోలీసులకు హైకోర్టు ఆదేశాలు

- హరీశ్ రావుపై పంజాగుట్ట పీఎస్‌లో చక్రధర్ గౌడ్ ఫిర్యాదు
- కేసు నమోదు కావడంతో హైకోర్టులో హరీశ్ రావు క్వాష్ పిటిషన్
- హరీశ్ రావును 28వ తేదీ వరకు అరెస్ట్ చేయవద్దని మధ్యంతర ఆదేశాలు మిగతా..2లో

# యోగ్యతకే భరోసా

## అనర్హులు ఒక్కరు కూడా లబ్ధి పొందకూడదు.. కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి

- అనర్హులు ఒక్కరు కూడా లబ్ధి పొందకూడదు.. కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి
- సాగు యోగ్యంకాని భూముల జాబితా రూపొందించాలి.. క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలి
- భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'
- 2023-24లో కనీసం 20 రోజులు ఉపాధి హామీ చేసినవారు దీనికి అర్హులు
- 26 నుంచి వీటితోపాటు ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ
- 11 నుంచి 15వ తేదీలోగా పథకాల అమలు సన్నద్ధత పనులు పూర్తి చేయాలి
- కలెక్టర్లు ఇన్‌చార్జి మంత్రుల ఆమోదంతో అర్హుల జాబితాలను విడుదల చేయాలి
- 24వ తేదీకల్లా గ్రామ, వార్డు సభలను పూర్తి చేయాలని ఆదేశం
- ప్రభుత్వంపై విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత కలెక్టర్లదేనని సీఎం వ్యాఖ్య
- మహిళా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నెలలో ఒక్కసారైనా బాలికల హాస్టళ్లను విజిట్ చేయాలని సూచన
- జనవరి 26 తర్వాత జిల్లాల్లో పర్యటనలు, తనిఖీలు చేస్తానని వెల్లడి

హైదరాబాద్: రాష్ట్రంలో రైతులు పంట వేసినా, వేయకపోయినా.. వ్యవసాయ యోగ్య మైన ప్రతి ఎకరా భూమికి రైతుభరోసా అందుతుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతులకు ఈ విషయంలో ఎలాంటి అనుమానాలు, అపోహలకు తావు లేదని చెప్పారు. రైతుభరోసాతోపాటు భూమి లేని నిరుపేద కూలీల కుటుంబాలకు ఏటా రూ.12 వేల నగదు సాయం అందించే 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకానికి ఈనెల 26 నుంచి శ్రీకారం చుడుతున్నామని వివరించారు. ఉపాధి హామీ పనులకు వెళ్తున్న భూమిలేని కుటుంబాలకు 'ఆత్మీయ భరోసా' పథకం వర్తిస్తుందని తెలిపారు. కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారుల జాబితాలు సిద్ధం చేయాలని కలెక్టర్లకు సూచించారు. సచివాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్ సుదీర్ఘంగా మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాల అమలు, అవసరమైన






వివరాల సేకరణ, లబ్ధిదారుల జాబితాల తయారీ మొదలైన అంశాలను చర్చించారు. పలు అంశాలపై కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. వారు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు. సీఎం రేవంత్ చెప్పిన అంశాలు ఆయన మాటల్లోనే... "వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా చెల్లించాలి. వ్యవసాయానికి అక్కరకు రాని భూములను గుర్తించి, వాటిని మాత్రమే ఈ పథకం నుంచి మినహాయించాలి. రియల్ ఎస్టేట్ భూములతోపాటు లేఅవుట్ చేసిన వాటిని, వ్యవసాయేతర అవసరాలకోసం 'నాలా' కన్వర్షన్ అయిన భూములు, మైనింగ్ భూములు, గోదాములు, మిగతా..2లో

## హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించాం

ఇతర దేశాల్లోని నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందన్న సీఎం

రాష్ట్రాన్ని రైజింగ్ తెలంగాణా అభివృద్ది చేయడమే కల అన్న రేవంత్ రెడ్డి

ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ప్రాంతం తయారీ రంగానికి కేంద్రంగా ఉండబోతుందన్న సీఎం



హైదరాబాద్: హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇతర దేశాల్లోని నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందన్నారు. సీఐఐ గ్రీన్ బిజినెస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశంలో మిగతా..2లో



## చిరు వ్యాపారికి రూ. 210 కోట్ల కరెంట్ బిల్

- హిమాచల్ ప్రదేశ్ హమీర్పూర్ జిల్లా జట్టాన్ గ్రామంలో ఘటన
- రూ. 4,047 బిల్లుకు బదులుగా రూ. 210 కోట్ల బిల్లు
- సాంకేతిక లోపం వల్ల అధిక బిల్లు వచ్చిందన్న అధికారులు

## నేనే క్షమాపణ చెప్పాను.. మీకు చెప్పడానికి ఏంటి నామోషీ?

- టీటీడీ ఛైర్మన్, సభ్యులు ప్రెస్ మీట్ పెట్టి క్షమాపణ చెప్పాలన్న పవన్
- కొందరు అధికారులు పని చేయడం మానేశారని మండిపాటు
- కూటమి ప్రభుత్వం 15 ఏళ్లకు తక్కువ కాకుండా ఉండాలని ఆకాంక్ష



తిరుపతి: తిరుమల తొక్కిసలాట ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధించిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ విషాద ఘటనపై టీటీడీ ఛైర్మన్, సభ్యులు ప్రెస్ మీట్ పెట్టి క్షమాపణ మిగతా..2లో



## కలెక్టర్ల పనితీరుపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్

హైదరాబాద్: ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. "డైట్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం. అయినా ఇలాంటి ఘటనలు జరగడం ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తోందంటూ సీరియస్ అయ్యారు. శుక్రవారం ఆయన కలెక్టర్ల సదస్సులో మాట్లాడుతూ, స్కూళ్లను కలెక్టర్లు తనిఖీ చేయకపోవడమే ఘటనలకు కారణమవుతున్నాయని.. ఇక నుంచి ప్రతివారం ప్రభుత్వ రెసిడెన్షియల్ మిగతా..2లో



## త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా నైపుణ్యగణనకు శ్రీకారం మంత్రి నారా లోకేశ్

జీవితకాలం ఉపయోగపడేలా స్కిల్ సెన్సస్ డాటా ఉండాలని మంత్రి సూచన

మంగళగిరి అనుభవాలతో మరింత అర్థవంతంగా సేకరణ

స్కిల్ డెవలప్‌మెంట్‌పై అధికారులతో మంత్రి లోకేశ్



## ఏపీ ప్రజలకు ప్రధాని మోదీ వెన్నుపోటు: వైఎస్ షర్మిల

- రాష్ట్ర ప్రజలను మోదీ దారుణంగా మోసం చేశారన్న షర్మిల
- విశాఖ పర్యటనలో విభజన హామీలపై ప్రధాని ఒక్క మాట కూడా మాట్లాడలేదని విమర్శ
- మోదీతో సీఎం చంద్రబాబుది సక్రమ సంబంధమైతే జగన్‌ది అక్రమ సంబంధమని వ్యాఖ్య

## రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశాం

### కొత్త ఏడాదిలో రాష్ట్రంలో నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలి

రాష్ట్ర పునర్నిర్మాణాన్ని ప్రారంభించామన్న చంద్రబాబు

నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని వ్యాఖ్య

రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామన్న సీఎం



అమరావతి: కొత్త ఏడాదిలో రాష్ట్రంలో నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్మాణ రంగం అధ్వానంగా మారిందని అన్నారు. తమను నమ్మిన ప్రజలు 93 శాతం స్ట్రైక్ రేట్ తో విజయాన్ని అందించారని... కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్నిర్మాణాన్ని ప్రారంభించామని చెప్పారు. గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో నిర్వహిస్తున్న నరెడ్కో ప్రాపర్టీ షోను చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ విశాఖకు వచ్చి రూ. 2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారని చంద్రబాబు తెలిపారు. నిర్మాణ రంగంపై 34 లక్షల మంది ఆధారపడి ఉన్నారని చెప్పారు. ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చామని అన్నారు.



భూ సమస్యలకు సంబంధించి గతంలో ఎన్నడూ చూడని విధంగా దరఖాస్తులు వస్తున్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. వైసీపీ ప్రభుత్వం చేసిన అక్రమాలే దీనికి కారణమని మండిపడ్డారు. భూ కబ్జాదారులపై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామని మిగతా..2లో

## ఢిల్లీలో పాతికేళ్లుగా బీజేపీకి అధికారం దక్కలేదు...

ఢిల్లీ: పాతికేళ్లుగా బీజేపీకి ఢిల్లీలో అధికారం దక్కలేదని, దీంతో ఇక్కడి ప్రజలపై ఆ పార్టీ ద్వేషం పెంచుకుందని ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. అందుకే బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఢిల్లీని నేర రాజధానిగా మారుస్తోందని మండిపడ్డారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు, గ్యాంగ్ వార్‌లు నిత్యకృత్యమైన నేపథ్యంలో మహిళలు ఇంట్లో నుంచి బయటకు అడుగు పెట్టాలంటే భయపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రోహింగ్యా చొరబాటుదారుల పేరుతో పూర్వాంచలి, దళితుల ఓట్లను పెద్ద ఎత్తున తొలగిస్తున్నట్లు ఆరోపించారు. ఈ చర్యలతో ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే ఆపార్ట్‌మెంట్లకు ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బందిని నియమించుకోవడానికి రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నిధులు మంజూరు చేస్తామన్నారు.

## పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరు

ఢిల్లీ: పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి పుణే కోర్టులో ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. 2023 మార్చిలో లండన్‌లో వీరసావర్కర్‌ను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యల మీద సావర్కర్ మనవడు సత్యకి సావర్కర్ పుణేలోని కోర్టులో పరువు నష్టం కేసు వేశారు. ఈ కేసుకు సంబంధించి ఈరోజు రాహుల్ గాంధీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు. ఆయనకు రూ.25 వేల పూచీకత్తు బాండ్‌పై ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రాహుల్ గాంధీకి పూచీకత్తుగా కాంగ్రెస్ సీనియర్ నేత మోహన్ కోర్టుకు హాజరయ్యారు.

## తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ

హైదరాబాద్: తెలంగాణలో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థులను బీజేపీ ప్రకటించింది. రెండు ఉపాధ్యాయ, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రకటించారు. నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థిగా పులి సర్వోత్తమ్ రెడ్డి (వరంగల్), కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థిగా మల్కా కొమురయ్య (పెద్దపల్లి), కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీ అంజిరెడ్డి (సంగారెడ్డి)ని ఎంపిక చేసినట్లు కిషన్ రెడ్డి ప్రకటించారు.

## హరీశ్ రావును 28వ తేదీ వరకు అరెస్ట్ చేయవద్దు.

### పోలీసులకు హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్: తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు తాత్కాలిక ఊరట లభించింది. పంజాగుట్ట పోలీసులు తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని, అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టులో హరీశ్ రావు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను గతంలో విచారించిన న్యాయస్థానం... హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది. ఈరోజు నేడు మరోసారి ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. కౌంటర్ దాఖలు చేయాలని ఫిర్యాదుదారు చక్రధర్ గౌడ్‌కు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 28వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దని మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గంలో హరీశ్ రావుపై చక్రధర్ గౌడ్ పోటీ చేశారు. అయితే హరీశ్ రావు కక్షకట్టి తనను క్రిమినల్ కేసుల్లో ఇరికించారని, తన ఫోన్‌ను ట్యాప్ చేయించారని ఆరోపిస్తూ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో హరీశ్ రావు క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

## ఏపీ ప్రజలకు ప్రధాని మోదీ వెన్నుపోటు: వైఎస్ షర్మిల

అమరావతి: ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచారని అన్నారు. హోదా ఇస్తామని మోసం చేశారని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేసిన మోదీతో సీఎం చంద్రబాబుది సక్రమ సంబంధమైతే జగన్‌ది అక్రమ సంబంధమని షర్మిల విమర్శించారు. ఈ మేరకు ఏపీసీసీ చీఫ్ ట్వీట్ చేశారు. "ఏపీ ప్రజలను ప్రధాని మోదీ దారుణంగా వెన్నుపోటు పొడిచారు. హోదా ఇస్తామని మోసం చేశారు. మొన్న మోదీ విశాఖ వచ్చినప్పుడు కనీసం విభజన హామీలపై ఒక్క మాట కూడా మాట్లాడలేదు. విశాఖ స్టీల్ మీద ఎటువంటి ప్రకటన లేదు. ప్రైవేటీకరణ మీద వైఖరి ఏంటో చెప్పలేదు. ఉత్తరాంధ్ర-రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ నిధులు గురించి మాట్లాడలేదు. కడప స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడలేదు. అలాంటి పార్టీతో టీడీపీ, జనసేన పొత్తు పెట్టుకున్నాయి. ఇదెక్కడి న్యాయం. ఏపీ ప్రజలను దారుణంగా మోసం చేసిన మోదీతో చంద్రబాబుది సక్రమ సంబంధం అయితే... జగన్‌ది అక్రమ సంబంధం. బడుగు బలహీన వర్గాల ఓట్లతో గెలిచిన జగన్... రాజశేఖర్ రెడ్డి ఆశయాలను గంగలో కలుపుతున్నారు. రాజశేఖర్ రెడ్డి గారు మతతత్వ బీజేపీని నిరంతరం వ్యతిరేకించారు. ఆయన వారసులమని చెప్పుకునే జగన్ బీజేపీతో ఎందుకు కొమ్ముకొస్తున్నారు. రాజశేఖర్ రెడ్డి వారసుల్లో బీజేపీని వ్యతిరేకిస్తుంది నేను మాత్రమే. ఈ రాష్ట్రంలో బీజేపీ వ్యతిరేక విధానాలపై పోరాటం చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే. మన దేశాన్ని రక్షించుకోవాలి అంటే కాంగ్రెస్ పార్టీ అవసరం" అని షర్మిల పేర్కొన్నారు.

## చిరు వ్యాపారికి రూ. 210 కోట్ల కరెంట్ బిల్

ఢిల్లీ: రెగ్యులర్ గా వచ్చే కరెంట్ బిల్లు కొంచెం పెరిగినా కంగారు పడిపోతుంటాం. అలాంటిది ఏకంగా కోట్లలో కరెంట్ బిల్లు వస్తే..? వారి పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. హిమాచల్ ప్రదేశ్ హమీర్పూర్ జిల్లా జట్టాన్ గ్రామానికి చెందిన చిరు వ్యాపారి లలిత్ ధిమాన్ కు సాధారణంగా రూ. 3 వేల లోపే కరెంట్ బిల్లు వచ్చేది. అలాంటిది తాజాగా రూ. 2,10,42,08,405 బిల్లు రావడంతో ఆయన షాక్ తిన్నాడు. విద్యుత్ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేశాడు. బిల్లు రికార్డులను పరిశీలించిన అధికారులు సాంకేతిక లోపం వల్లే అధిక బిల్లు వచ్చిందని పేర్కొన్నారు. బిల్లు రూ. 4,047 అని సవరించడంతో లలిత్ ఊపిరి పీల్చుకున్నాడు. గతంలో కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. గుజరాత్ లో టైలర్ పని చేసే అన్సారీకి రూ. 86 లక్షల కరెంట్ బిల్లు వచ్చింది.

## హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించాం

మొదటి పేజి తరువాయి

సీఐఐ గ్రీన్ బిజినెస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న సీఎం మాట్లాడుతూ... హైదరాబాద్‌ను కాలుష్యరహిత నగరంగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. రాష్ట్రాన్ని రైజింగ్ తెలంగాణగా అభివృద్ధి చేయడమే తన కల అన్నారు. ప్రకృతి విపత్తులను ఎదుర్కోవడానికి హైదరాబాద్ సిద్ధమవుతోందని సీఎం అన్నారు. హైదరాబాద్ ను వరదలు లేని నగరంగా తీర్చిదిద్దాలనుకుంటున్నట్లు చెప్పారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌ను అనుసంధానించే రేడియల్ రోడ్లు నిర్మించబోతున్నట్లు చెప్పారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఉన్న ప్రాంతం తయారీ రంగానికి కేంద్రంగా ఉండబోతుందన్నారు. నైపుణ్యాలు, ఉద్యోగ కల్పనపై ప్రధానంగా దృష్టి సారించినట్లు చెప్పారు. రాష్ట్రానికి తీర ప్రాంతం లేదని, అందుకే డ్రైపోర్టు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తే అద్భుతాలు సృష్టించవచ్చునన్నారు. హైదరాబాద్‌ను కాలుష్యరహిత నగరంగా మార్చేందుకు 3,200 ఈవీ బస్సులను ఆర్టీసీలోకి తీసుకు వస్తున్నామని, ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్, రోడ్డు పన్నును తొలగించామన్నారు.

## కలెక్టర్ల పనితీరుపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్

మొదటి పేజి తరువాయి



ఇక నుంచి ప్రతివారం ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లల్లో కలెక్టర్లు తనిఖీలుచేసి రిపోర్ట్ ఇవ్వాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి. కొంతమంది కలెక్టర్లు ఫీల్డ్ విజిట్ చేయడం లేదు. అలసత్వం వహిస్తున్న కలెక్టర్లపై వేటు తప్పదు" అంటూ సీఎం హెచ్చరించారు. "జనవరి 26 తర్వాత ఆకస్మిక పర్యటలు ఉంటాయి. అన్ని రకాల వివరాలతో సిద్ధంగా ఉండాలి. ఈ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తోంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన కుల గణన సర్వే 96 శాతం పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్లకు అభినందనలు. ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా తీసుకున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లే. కలెక్టర్ల పనితీరే ప్రభుత్వ పనితీరుకు కొలమానం. కలెక్టర్లు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని గతంలోనే ఆదేశాలు ఇచ్చాం. కానీ కొంతమంది ఇంకా ఆఫీసులలో కూర్చునే పనిచేయాలని భావిస్తున్నారు" అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. "సమస్యలు వచ్చినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది. మీ పని తీరును మరింత మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయ యోగ్యం కాని భూములకు కూడా గతంలో రైతు పెట్టుబడి సాయం అందించారు. అనర్హులకు రైతు భరోసా ఇవ్వొద్దు. క్షేత్ర స్థాయిలో వెళ్లి అనర్హులను గుర్తించాల్సిందే. భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. రాష్ట్రంలో వన్ రేషన్ వన్ స్టేట్ విధానాన్ని తీసుకురాబోతున్నాం. తెలంగాణలో ఒకరికి ఒకచోట మాత్రమే రేషన్ కార్డు ఉండాలి. ఈ నెల 11 నుంచి 15లోగా పథకాల అమలుకు కావాల్సిన ప్రిపరేటరీ వర్క్ పూర్తి చేయాలి. కలెక్టర్లు అర్హుల జాబితాను ఇంఛార్జ్ మంత్రికి అందించాలి. ఇంఛార్జ్ మినిస్టర్ ఆమోదంతోనే కలెక్టర్లు అర్హుల జాబితాను విడుదల చేయాలి. ..జనవరి 26న అంత్యంత ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేయబోతున్నాం. ఇందుకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలి. ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందని, గొప్పగా పనిచేస్తున్నదన్న నమ్మకం ప్రజలకు కలిగించాలి. ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు నెలలో ఒక్కసారైనా హాస్టల్స్ విజిట్ చేసి రాత్రి బస చేయాలి. మహిళా అధికారులు బాలికల హాస్టళ్లకు వెళ్లి అక్కడి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపండి. సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయికి చేరేలా చర్యలు తీసుకోండి. జనవరి 26 తరువాత నేను ఆకస్మిక తనిఖీలు చేస్తా. నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవు" అంటూ సీఎం రేవంత్ వార్నింగ్ ఇచ్చారు.

# యోగ్యతకే భరోసా

మొదటి పేజి తరువాయి



'నాలా' కన్వర్షన్ అయిన భూములు, మైనింగ్ భూములు, గోదాములు, ఫంక్షన్ హాళ్లు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు, అభివృద్ధి పనులకు ప్రభుత్వం సేకరించిన భూములు రైతుభరోసా అనర్హత జాబితాలోకి వస్తాయి. ఈ మేరకు గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులు, డీటీసీపీ లేఅవుట్ రికార్డులు, సంబంధిత విభాగాల రికార్డుల్లో ఉన్న వివరాల ఆధారంగా ఈ జాబితా రూపొందించాలి. విలేజ్ మ్యాప్‌లతోపాటు అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి అనర్హమైన భూములను ధ్రువీకరించుకుని, గ్రామసభలో ప్రచురించాలి. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా అందించాలి. అదే సమయంలో అనర్హులు ఒక్కరు కూడా లబ్ధి పొందకుండా చూడాల్సిన బాధ్యత కూడా కలెక్టర్లపై ఉంది. ఇందుకోసం ప్రతి జిల్లాకు, ప్రతి మండలానికో నోడల్ ఆఫీసర్‌ను నియమించాలి. గతంలో రైతు బంధు పేరిట భారీ ఎత్తున ప్రజాధనం దుర్వినియోగమైంది. వ్యవసాయ యోగ్యం కాని భూములకు కూడా పంట పెట్టుబడి సాయం అందించారు. ఈసారి అలాంటి పొరపాటు జరగకూడదు.

ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా..

రాష్ట్రంలో భూమిలేని నిరుపేద ఉపాధి కూలీల కుటుంబాలకు 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'పథకం ఏటా రూ.12 వేలు నగదు సాయం అందిస్తాం. 2023%-%24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పనులు చేసిన భూమి లేని కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుంది. ఏళ్లకేళ్లుగా రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్న కొత్త రేషన్‌కార్డులతోపాటు గూడులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తాం. గతంలో ఉన్న అర్హత నిబంధనల ప్రకారమే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తాం. ఒక కుటుంబానికి ఒకేచోట రేషన్‌కార్డు ఉండాలి. వేర్వేరు ప్రాంతాల్లో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. రాబోయే రోజుల్లో 'వన్ రేషన్.. వన్ స్టేట్'విధానాన్ని తీసుకురాబోతున్నాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డు లబ్ధిదారుల జాబితాలను కూడా గ్రామ సభల్లో వెల్లడించాలి.

నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు..

ఇందిరమ్మ యాప్ ద్వారా గుర్తించిన 18.32 లక్షల మంది వివరాలను జిల్లాలకు పంపించాం. అందులో అత్యంత నిరుపేదలుగా గుర్తించిన వారికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి. తొలి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేశాం. అర్హుల జాబితాలను వెంటనే సిద్ధం చేయాలి. పథకాలను సమర్థంగా అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపైనే ఉంది. జిల్లా ఇన్‌చార్జి మంత్రుల ఆమోదంతో అర్హుల జాబితాలను గ్రామసభలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డు సభల్లో ప్రదర్శించాలి. లబ్ధిదారుల ఎంపికకు సేకరించిన వివరాలు, తయారు చేసిన జాబితాలను వెల్లడించాలి. ఈ నెల 11 నుంచి 15వ తేదీలోగా వివిధ పథకాలకు సంబంధించి సన్నద్ధత పనులను పూర్తి చేయాలి. జిల్లా ఇన్‌చార్జి మంత్రుల సారథ్యంలో అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, నోడల్ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలి. 24వ తేదీలోగా గ్రామ సభలు పూర్తి చేయాలి. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు అయినందున ఈ జనవరి 26న జరిగే గణతంత్ర వేడుకలకు అత్యంత ప్రాధాన్యముంది. ఈ రోజున నాలుగు ప్రతిష్టాత్మకమైన పథకాల అమలుకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది.

### విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత కలెక్టర్లదే..

మా ప్రభుత్వానికి పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి రెండు కళ్లలాంటివి. ఈ ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందనే నమ్మకం, విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపైనే ఉంది. జిల్లా కలెక్టర్లే ప్రభుత్వానికి అసలైన ప్రతినిధులు. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే వారే నిర్ణయాత్మక పాత్రను పోషిస్తారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లే. ప్రభుత్వ పని తీరుకు అదే కొలమానం అవుతుంది. కొందరు కలెక్టర్లు ఇప్పటికీ ఆఫీసుల్లోనే కూర్చొని పనిచేయాలని అనుకుంటున్నారు. క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లాలని గతంలో మేం సూచించాం. సమస్యలు వచ్చినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కోవాలి.."అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఈ సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్, అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### జనవరి 26 తర్వాత జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు

జనవరి 26 తరువాత జిల్లాల్లో పర్యటిస్తా. ఆకస్మిక తనిఖీలు చేస్తా. ప్రభుత్వ వ్యవస్థలో ఎక్కడ నిర్లక్ష్యం కనిపించినా కఠిన చర్యలు తప్పవు. కలెక్టర్లు క్షేత్రస్థాయి అధికారులను కూడా అప్రమత్తం చేయాలి. మహిళా ఐఏఎస్ అధికారులతోపాటు ఐపీఎస్ అధికారులు కూడా నెలలో ఒక్కసారైనా బాలికల హాస్టళ్లను విజిట్ చేయాలి. అక్కడే రాత్రి బస చేయాలి. విద్యార్థుల అవసరాలను, ఏమైనా సమస్యలుంటే తెలుసుకొని పరిష్కరించాలి. ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయికి చేరేలా చర్యలు తీసుకోవాలి.

## రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశాం



రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామని చెప్పారు. ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే తమ లక్ష్యమని అన్నారు. టీడీఆర్ బాండ్లలో డబ్బులు తీసుకుంది ఒకరు... నష్టపోయింది ఇంకొకరని చంద్రబాబు చెప్పారు. దీన్ని కూడా గత పాలకులు అక్రమాలకు వాడుకున్నారని... అవినీతికి పాల్పడ్డవారిని వదిలిపెట్టబోమని... అమాయకుల్ని కాపాడతామని తెలిపారు. అమరావతి పనులను రూ.50 వేల కోట్లతో ప్రారంభిస్తామని చెప్పారు. రియల్ ఎస్టేట్ ఎక్కడ బాగుంటుందో అక్కడ సంపద సృష్టి జరుగుతుంది అన్నారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు కన్నా పెద్దగా అమరావతి చుట్టూ 183 కి.మీ మేర రింగ్ రోడ్డుకు ప్లాన్ సిద్ధం చేశామని... అది పూర్తయితే గుంటూరు-అమరావతి పట్టణాలు కలిసిపోతాయని తెలిపారు. దేశంలో అమరావతి లాంటి నగరం మరొకటి రాదని... కొత్త నగరాన్ని బెస్ట్ మోడల్ సిటీగా నిర్మిస్తామని చెప్పారు. ఒక్క అమరావతినే కాదు విశాఖ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, తిరుపతి లాంటి పట్టణాలను కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## నేనే క్షమాపణ చెప్పాను.. మీకు చెప్పడానికి ఏంటి నామోషీ?



ప్రెస్ మీట్ పెట్టి క్షమాపణ చెప్పాలని సూచించారు. తానే క్షమాపణ చెప్పినప్పుడు... మీకు చెప్పడానికి నామోషీ ఏమిటని ప్రశ్నించారు. తాను మాత్రమే దోషిగా నిలబడాలా? అని ప్రశ్నించారు. వీఐపీ ట్రీట్మెంట్ తగ్గించాలని... కామన్ మేన్ ట్రీట్మెంట్ పెంచాలని చెప్పారు. పిఠాపురం నియోజకవర్గం కుమారపురంలో గోకులం షెడ్లను పవన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్డీయే, చంద్రబాబు నాయకత్వాన్ని నమ్మి మీరంతా ఓట్లు వేశారని... ఎక్కడ తప్పు జరిగినా స్పందించే గుణం ఉండాలని... అందుకే తిరుపతి తొక్కిసలాట ఘటనపై మనస్ఫూర్తిగా క్షమాపణ కోరానని పవన్ అన్నారు. గోకులాల ద్వారా చిన్న, కౌలు రైతులు బాగుపడతారని పవన్ చెప్పారు. వైసీపీ పాలనలో 268 గోకులం షెడ్లను నిర్మిస్తే... ఈ ఆరు నెలల్లో తమ ప్రభుత్వంలో 12,500 షెడ్లను నిర్మించామని తెలిపారు. భవిష్యత్తులో 20 వేల గోకులాలను నిర్మిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం పాడి పరిశ్రమను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో అలవాటు పడిన కొందరు అధికారులు పని చేయడం మానేశారని పవన్ మండిపడ్డారు. తనకు అధికారం అంటే అలంకారం కాదని చెప్పారు. ఎవరైనా ఇష్టానుసారం వ్యవహరిస్తే తొక్కి నార తీస్తానని హెచ్చరించారు. 15 ఏళ్లకు తక్కువ కాకుండా కూటమి ప్రభుత్వం ఉండాలని కోరుకుంటున్నానని చెప్పారు. తనకు డబ్బు, పేరు మీద ఇష్టం లేదని... తనకు బాధ్యత మాత్రమే ఉందని అన్నారు. పిఠాపురం నుంచి జిల్లాల పర్యటనను మొదలు పెడతానని చెప్పారు.

# త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా నైపుణ్యగణనకు శ్రీకారం



అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే స్కిల్ సెన్సస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. దేశంలోనే తొలిసారిగా చేపట్టనున్న స్కిల్ సెన్సస్ విధివిధానాలపై స్కిల్ డెవలప్ మెంట్ శాఖ అధికారులతో మంత్రి లోకేశ్ ఉండవల్లి నివాసంలో సమీక్షించారు. మంగళగిరిలో చేపట్టిన నైపుణ్యగణన అనుభవాలను పరిగణనలోకి తీసుకొని మరింత అర్థవంతంగా, సులభతరంగా రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్ చేపట్టాలని అన్నారు. స్కిల్ సెన్సస్ ద్వారా సేకరించిన డాటా యువతకు జీవితకాలం ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. ఆర్గనైజ్డ్ సెక్టార్లతో పాటు అన్ ఆర్గనైజ్డ్ స్కిల్ డాటాను కూడా సేకరించాలని అన్నారు. స్కిల్డ్ వర్కర్లకు టీడీపీ కేంద్ర కార్యాలయంలో తాము సొంత నిధులతో శిక్షణ ఇస్తూ ఉద్యోగావకాశాలు సైతం కల్పిస్తున్నామని, ఆ మోడల్‌ను నమూనాగా తీసుకొని ఓం క్యాప్ ద్వారా యువతకు విదేశాల్లో ఉద్యోగాలు కల్పించేలా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కేవలం అరబ్ దేశాల్లో మాత్రమే కాకుండా యూరోపియన్, సౌత్ ఈస్ట్ ఏషియా దేశాల్లో స్కిల్డ్ వర్కర్లకు డిమాండ్ ఉందని, ఆయా దేశాల్లో అవసరాన్ని బట్టి స్థానికంగా శిక్షణా కార్యక్రమాలను నిర్వహించినట్లయితే సుమారు 2లక్షలమంది వరకు విదేశాల్లో ఉద్యోగావకాశాలు కల్పించవచ్చని అన్నారు. ఇందుకోసం వివిధ ప్రభుత్వ కళాశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు జర్మన్, జపనీస్ వంటి భాషలను కూడా నేర్పించాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్, ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని అంతర్జాతీయస్థాయి డిమాండ్‌కు అనుగుణంగా యువతను తీర్చిదిద్దాలని సూచించారు. స్కిల్ సెన్సస్ పూర్తయ్యాక యువతను వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ తీసుకునేలా చైతన్యపరచాలని అన్నారు. రాష్ట్రంలో ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యాన్ని చేరుకోవడంతో పాటు పేద, మధ్యతరగతి కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే స్కిల్ సెన్సస్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. స్కిల్ సెన్సస్ డాటా సమీకృతం చేసే సమయంలో సీడాప్, ఏపీఎస్ఎస్‌డీసీ, నాప్ డాటా డబ్లింగ్ కాకుండా చూసుకోవాలని మంత్రి లోకేశ్ అన్నారు. ఈ సమావేశంలో స్కిల్ డెవలప్ మెంట్ కార్యదర్శి కోన శశిధర్, స్కిల్ డెవలప్‌మెంట్ ఎంపీ గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బందర్ టూ హైదరాబాద్ - సీఎం రేవంత్ కొత్త ప్లాన్ అదుర్స్

హైదరాబాద: సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశం హైదరాబాద్‌లో జరగడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఏర్పడి దశాబ్దం పూర్తవుతుండగా, రాష్ట్ర అభివృద్ధి కోసం "తెలంగాణ రైజింగ్" అనే ఒక కలతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. పూర్తి డీటేల్స్ తెలుసుకుందాం పదండి...

డ్రై పోర్ట్ ఏర్పాటు

తెలంగాణకు తీరప్రాంతం లేకపోవడంతో డ్రై పోర్ట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని సీఎం తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని బందర్ ఓడరేవు ద్వారా ప్రత్యేక రహదారి, రైల్వే కనెక్షన్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

ఫోర్త్ సిటీ – ఫ్యూచర్ సిటీ

హైదరాబాద్‌ను "ఫోర్త్ సిటీ"గా, "ఫ్యూచర్ సిటీ"గా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని సీఎం వివరించారు. న్యూయార్క్, లండన్, టోక్యో, సియోల్, దుబాయ్ నగరాలతో పోటీ పడగల నగరంగా దీన్ని అభివృద్ధి చేయాలని ఆయన చెప్పారు. ఫ్యూచర్ సిటీ పూర్తిగా సేవా రంగంతో కూడిన, కాలుష్య రహిత "నెట్ జీరో సిటీ"గా తయారవుతుందని ఆయన పేర్కొన్నారు.

వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా చర్యలు

తెలంగాణ రాష్ట్రం ఎలక్ట్రిక్ వాహనాల విభాగంలో దేశంలోనే ముందున్నదని సీఎం రేవంత్ తెలిపారు. ఇప్పటికే 3,200 ఈవీ బస్సులను ఆర్టీసీకి ప్రవేశపెడుతున్నామన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల రిజిస్ట్రేషన్, రోడ్డు పన్ను పూర్తిగా తొలగించడం వలన ఈ రంగం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే, వరదలు లేని నగరంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

మూసీ పునరుజ్జీవన ప్రణాళిక

మూసీ నదిని పునరుజ్జీవింపజేసే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని సీఎం చెప్పారు. ఈ నది 55 కిలోమీటర్ల మేర మంచినీటితో ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నారు. 2050 వరకు తాగు నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.

రీజినల్ రింగ్ రోడ్ – రైల్వే

360 కిలోమీటర్ల పొడవు కలిగిన రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణంలో ఉందని సీఎం వివరించారు. %ూ==, ===%లను అనుసంధానించే రేడియల్ రోడ్లు కూడా నిర్మిస్తామని తెలిపారు. అలాగే, ఈ రింగ్ రోడ్ చుట్టుపక్కల ప్రాంతాన్ని తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ఆయన వెల్లడించారు.




పరిశ్రమల అభివృద్ధి

ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, సోలార్ పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తుందని సీఎం తెలిపారు. స్కిల్స్ అభివృద్ధి, ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టి, తెలంగాణను చైనాకు ప్లస్ సిటీగా మారుస్తామని చెప్పారు.

గ్రామీణ తెలంగాణ అభివృద్ధి

అవుటర్ రింగ్ రోడ్ వెలుపల ఉన్న గ్రామీణ తెలంగాణ ప్రాంతాల్లో వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, కోల్డ్ స్టోరేజీలు, గిడ్డంగుల అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం తెలిపారు.

### పెట్టుబడిదారులకు ఆహ్వానం

"తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు మాతో కలిసి రండి. ప్రపంచంలోనే అత్యుత్తమ వ్యాపార సౌలభ్యాన్ని అందిస్తాం. రండి%ొ% కలిసి అద్భుతాలు సృష్టిద్దాం" అంటూ సీఎం రేవంత్ రెడ్డి పెట్టుబడిదారులకు ఆహ్వానం పలికారు.

## పండగకు ఊరికి వెళ్ళే ప్రజలకు దొంగతనాల నివారణ గురించి సైబరాబాద్ పోలీస్ వారి ముఖ్య సూచన

### షాద్ నగర్ సి.ఐ విజయకుమార్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి / జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):మీరు ఊరికి వెళ్ళే సమయంలో వీలైనంత మేరకు ఇంటిలో విలువైన వస్తువులు, నగదు మరియు బంగారం ఆభరణాలు పెట్టకండి వాటిని బ్యాంకు లాకర్లో లేదా భద్రంగా ఉన్న చోట దాచుకోవడం ఉత్తమం.బీరువా తాళం చెవులు బీరువా పైన కానీ, బీరువాలోని బట్టల క్రింద, ఇంట్లో పెట్టి వెళ్లవద్దు.వాహనాలను ఇంటి వద్దనే పార్క్ చేసి తాళం చెవులు వెంట తీసుకుని వెళ్తే మంచిది.ఇంటి ముందు తలుపులకు సెంటర్ లాక్ వేసి బయట గొళ్ళెం పెట్టకండి.ఇళ్లకు నాసిరకం తాళాలు వాడొద్దు, తాళం కనపడకుండా కర్టెన్స్ వేయాలి.ఇంటి తలుపుల ముందు చెప్పులు ఉంచండి.బయట గేటుకు లోపల నుంచి తాళం వేయండి.బయటకు వెళ్ళేపుడు ఇంట్లో మరియు బయట లైట్ వేసి ఉంచండి.పేపర్ బాయ్ మరియు పాలు వేసే వాళ్లకు రావద్దని చెప్పండి.నమ్మకమైన వాచ్ మెన్ లను మాత్రమే నియమించుకోండి.మీరు ఊరికి వెళ్ళేటప్పుడు మీకు నమ్మకమైన వారికి అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వండి.ఊరికి వెళ్ళిన తర్వాత కూడా ఇంటి పక్క వారికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకుంటూ ఉండాలి.బయటకు వెళ్లేటప్పుడు, వాకిట్లో ముగ్గులు వేసేటప్పుడు మెడలోని బంగారు ఆభరణాలు జాగ్రత్త. వీలైతే చీర కొంగుతో కవర్ చేసుకుంటే మంచిది.మీ కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే దొంగలు భయపడే అవకాశం ఉంది, భద్రత ఎక్కువగా ఉంటుంది.మీ ఇంటికి సీసీ కెమెరాలు సొంతంగా ఏర్పాటు చేసుకుని డి.వి.ఆర్ ని రహస్య ప్రదేశాలలో భద్రపర్చుకోవాలి. మరియు మొబైల్ యాప్ ద్వారా సీసీకెమెరా దృశ్యాలు ఎప్పటికప్పుడు వీక్షించే అవకాశం ఉంటుంది.మీరు బస్సు లేదా రైలు ప్రయాణ సమయంలో అపరిచిత వ్యక్తులు ఇచ్చిన తిను బండారాలుతీసుకోకూడదు, మీ వెంట విలువైన వస్తువులను తీసుకుని వెళుతున్నట్లయితే అట్టి బ్యాగును మీ దగ్గరే జాగ్రత్తగా అంటి పెట్టుకుని ఉంచుకోవలెను.మీరు బయటికి వెళ్ళే విషయాన్ని ఎట్టి పరిస్థితుల్లో సోషల్ మీడియాలో షేర్ చేయకండి.మీకు ఎవరిమీదైనా అనుమానం వస్తే 100 టోల్ ఫ్రీ నెంబర్ కు,డయల్ చేయండి.విజయ్ కుమార్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ షాద్‌నగర్ పోలీస్ స్టేషన్. ఫోన్ నంబర్.94407 95741డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఫోన్ నెంబర్91 87125 68360అడ్మిన్ ఎస్ఐ బలరాం నాయక్ ఫోన్ నెంబర్ .87125 68259

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు పతంగుల తయారీ, రంగవల్లుల పోటీలు



ఆత్మకూరు / జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):వనపర్తి జిల్లా ఆత్మకూర్ మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం సంక్రాంతి సంబరాల్లో భాగంగా అబ్బాయిలకు పతంగుల తయారీ, అమ్మాయిలకు రంగవల్లుల పోటీ నిర్వహించి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదిలేటి, ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి గణిత శాస్త్రం, నితీష్ కుమార్ ఆంగ్లం, రవికుమార్ భౌతికశాస్త్రం, బి శ్రీకాంత్ తెలుగు పండితులు, కే పద్మావతి జీవశాస్త్రం, బి చిలకమ్మా సాంఘిక శాస్త్రం, డి శిరీష గణిత శాస్త్రం, అబిదా బేగం హిందీ పండితులు, నరసింహ యాదవ్ వ్యాయామ ఉపాధ్యాయుడు, మరియు బీఈడి శిక్షణార్థులు, పాఠశాల విద్యార్థులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల ఆశలు వమ్ము చేయం సమస్యల పరిష్కారానికి సర్కార్ సానుకూలత



కరీంనగర్ జిల్లా / జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం లో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలో క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్ ) లో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ అనుబంధ తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించిన సందర్భంగా ఆయన ఆశావర్కర్లతో మాట్లాడారు. ఆశావర్కర్లు ప్రజలకు అందించిన సేవలు ప్రశంసనీయమైనవని, ముఖ్యంగా కరోనా సమయంలో అందించిన సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో కూడా ఆశా వర్కర్ల తోడ్పాటు ఉందన్నారు. ఆశా వర్కర్ల సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తిస్తుందని, అందుకే వారి సమస్యల పరిష్కరం విషయంలో ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లు పెట్టుకున్న ఆశలను వమ్ము చేయమని ఆయన స్పష్టం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వం నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నిరాశాజనంగా ఉందని, ఈ కారణంగానే ఆశా వర్కర్ల సమస్యలను తీర్చడంలో కొంత జాప్యం జరుగుతోందన్నారు. ఎమ్మెల్యేగానే కాకుండా ఒక డాక్టర్ ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిపూర్ణంగా తెలుసన్నారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని, సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఈ సందర్భంగా ఆశావర్కర్లకు హామీ ఇచ్చారు. వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశావర్కర్లకు 18,000 రూపాయల స్థిరమైన వేతనం ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఎమ్మెల్యేకు అందించిన వినతిపత్రంలో ఆశావర్కర్లు కోరారు. అలాగే ఆశావర్కర్లకు పదోన్నతులు, ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత,ప్రసూతి సెలవులు,పెండింగ్ బకాయిలు చెల్లింపు, ఆస్పత్రులలో రెస్ట్ రూం ఏర్పాటు వంటి తదితర సమస్యలు పరిష్కరించాలని ఆశావర్కర్లు ఆ వినతిపత్రంలో ఎమ్మెల్యేను కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎన్.రజిత, ఉపాధ్యక్షురాలు కె. వెంకటలక్ష్మి, కె రజిత, ఎ.రజిత, జ్యోతి,రమ, పద్మతోపాటు తిమ్మాపూర్, మానకొండూర్, గన్నేరువరం,బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాలకు చెందిన ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ 2025 డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ టీఎస్ యుటిఎఫ్ చిన్నంబావి మండల శాఖ ఆధ్వర్యంలో.




చిన్నంబావి / జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):చిన్నంబావి మండల విద్యాశాఖాధికారి ఎన్ గణేష్ కుమార్ ఎంపిఓ మరియు పి రాజేందర్ రావు జిహెచ్ఎం దగడ వారు చేతుల మీదుగా టీఎస్ యుటిఎఫ్ - 2025 డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ ఎం ఆర్ సి భవనం లో చేయడం జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ చిన్నంబావి మండల అధ్యక్షులు భోగరాజు వెంకటేష్ మాట్లాడుతూ.ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సంఘము టీఎస్ యుటిఎఫ్ ఒక్కటే అని, అలాగే ఉపాధ్యాయులకు పెండింగ్ డి ఏ లు పిఆర్సి వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో టీఎస్ యు టీ ఎఫ్ చిన్నంబావి మండల ప్రధాన కార్యదర్శి కె. శివ శంకర్, కోశాధికారి. డిబాలరాజు,ఉపాధ్యక్షులు,పవన్కళ్యాణ్, సాలెహ,ఉపాధ్యాయులు సిహెచ్.రామ కృష్ణ, దేవమ్మ, ఉమావతి, యాదయ్య,కేజీబీవీ ఉపాధ్యాయునిలు తదితరులు పాల్గొనడం జరిగింది..

## అసాంఘిక కార్యకలాపాలు పూర్తిగా నిషేధం -జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



నర్సీపట్నం,/ జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):సంక్రాంతి పండుగ సమయంలో కోడిపందేలు, పేకాట, మరియు ఇతర జూదక్రీడల నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా హెచ్చరించారు. ప్రజల జీవితాలకు, సమాజ శాంతికి భంగం కలిగించే ఇటువంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కోడిపందేలు, పేకాట నిర్వహణ పూర్తిగా చట్టవిరుద్ధం. ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నాయని తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి. కోడిపందేలు నిర్వహకులు, కోడికత్తుల తయారీదారులు, మరియు పేకాట శిబిరాల నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమోదు చేసి, నిఘా కొనసాగిస్తున్నామన్నారు. కోడిపందేలు నిర్వహణకు స్థలాలు, భూములు అందించిన వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుంది. పండుగ రోజుల్లో కోడిపందేలు మరియు పేకాట నిర్వహణ అడ్డుకునేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ బృందాలు ఏర్పాటు. డ్రోన్ కెమెరాలు, సీక్రెట్ స్క్వాడ్ బృందాలతో 24/7 ప్రత్యేక నిఘా. ప్రధాన గ్రామాలు, మండలాల్లో సరిహద్దుల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగింది. జూదక్రీడల కారణంగా ప్రజలు డబ్బు కోల్పోవడంతో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో పడుతున్నాయి. జూద వ్యసనాలు కుటుంబ సంబంధాలను దెబ్బతీయడం, ఆర్థిక సమస్యలు పెరగడం జరుగుతోంది. సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలి. కబడ్డీ మరియు గాలిపటాల ఆటల వంటి ఇతర సంప్రదాయ ఆటలను ప్రోత్సహించాలి. ఎవరైనా కోడిపందేలు లేదా పేకాట నిర్వహిస్తే వెంటనే డయల్ 100 లేక 112 కు కాల్ చేసి సమాచారం తెలియజేయాలని జిల్లా ఎస్పీ కోరారు. సమాచారం ఇచ్చిన వారి వ్యక్తిగత వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడును అని తెలియజేశారు. అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. మైనర్లు, యువత జూదక్రీడల్లో పాల్గొనడం వల్ల వారి భవిష్యత్తుపై చెడు ప్రభావం పడుతుంది. అందరూ సంక్రాంతి పండుగను సాంప్రదాయబద్ధంగా, కుటుంబంతో కలిసి జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు.

## మన తప్పిదాలే మన పిల్లలకు ప్రమాదాలా!



నాయుడుపేట, / జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):కూర్చున్న కొమ్మనే నరికి క్రింద పడి గాయాలపాలు అవ్వడమంటే ఇదేనేమో. కలలు కన్నాం. కష్టపడ్డాం. కూడబెట్టుకొని కట్టుకున్నాం. అంతా బాగానే ఉంది. కానీ అసలు సమస్య అక్కడే మొదలయ్యింది. కన్న పిల్లలకు, తరువాతి తరాలు కోసం ఒక మంచి ఇల్లునైతే ఇవ్వగాలిగాము. కానీ అదే ఇంటిచుట్టూ చక్కటి వాతావరణాన్ని ఇవ్వలేకపోతున్నాము. ఉన్న ఇసుకని మొత్తం వాడేశాము. నేడు వర్షపు నీటిని వడకట్టి ఇవ్వడానికి నదిలో ఇసుకే లేదు. చుట్టూ ఉన్న నదులను, చెరువులను ఆక్రమించేసాము. వరదనీరు పారడానికి, నిలవడానికి ప్రదేశాలే లేవు. ప్రకృతి ఇచ్చింది తీసుకోకుండా, ప్రకృతినే దోచేసాము. ప్రశాంతమైన వాతావరణం కనుచూపుమేరలో కనిపించడం లేదు. మిద్దెలు, మేడలు కట్టగాలిగాము కానీ మేడ దాటి భయటకు వస్తే శరీరానికి తగిలేదంతా కాలుష్యమే. ఆ తరువాత కుటుంబమంతా విషతుల్యమే. కళ్ళముందే స్వర్ణముఖినదిలో నుండి కుప్పలు కుప్పలుగా ఇసుక ఎడ్లబండ్ల రూపంలో నాయుడుపేట దాటుతుంటే నోరుతెరిచి మాట్లాడే నాధుడే కరువయ్యాడు. రిక్షా తోక్కుకునే వాడి నుండి రోడ్డు మీద నడిచి వెళ్ళే వారి వరకు నేనున్నానని మండే ఎండల్లో నీడనిచ్చే పచ్చటి పెద్ద పెద్ద చెట్లును గోమతి సెంటర్ నుండి పార్క్ వరకు క్షణాల్లో పెకలించి పడేశారు. దీనిని నాయుడుపేట అభివృద్ధి అందామా!

## రజకులను కించపరిచేలా మాట్లాడిన చిట్టిబాబును అరెస్టు చేయాలి

### రజక సంఘం ఆధ్వర్యంలో శంకరపట్నంలో చిట్టిబాబు దిష్టి బొమ్మ దగ్ధం



కరీంనగర్ జిల్లా / జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):24/7 టీవీ డిబేట్లో రజకులను హేళన చేసే విధంగా చులకన భావంతో మాట్లాడిన సినీ రాజకీయ విశ్లేషకుడు త్రిపురనేని చిట్టిబాబు దిష్టిబొమ్మను శంకరపట్నం మండల రజక సంఘం అధ్యక్షుడు తాడిచెర్ల తిరుపతి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజకులను కించపరిచేలా టీవీ డిబేట్లో మాట్లాడిన చిట్టిబాబును వెంటనే అరెస్టు చేయాలని రజక జాతికి చిట్టిబాబు వెంటనే భహిరంగ క్షమాపణ చెప్పాలని, అలగే 24/7 న్యూస్ చానెల్ కూడా దీనికి భాద్యత వహించి వారి చానెల్లో చిట్టి బాబుతో క్షమాపణలు చెప్పించాలని లేనిపక్షంలో రాష్ట్రస్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అవసరమైతే చిట్టిబాబు పై భౌతిక దాడులు చేసేందుకు కూడా వెనకాడేది లేదని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ నాంపల్లి శంకరయ్య మండల ప్రధాన కార్యదర్శి కల్లెపెల్లి క్రాంతికుమార్, కోశాధికారి రాసమల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కల్లెపెల్లి కిరణ్, రాసమల్ల ఎల్లయ్య, ప్రచార కార్యదర్శి నేరేళ్ల సంతోష్, నాంపల్లి వెంకటేష్, చిర్ర సంపత్, నాయకులు కల్లెపెల్లి కనకయ్య, రాసమల్ల సమ్మయ్య, రాచర్ల వెంకటేశం, మునిగంటి ఐలయ్య, ముప్పు కుమార్, పాంద్రాల మహేష్, పావురాల రవి, నాంపెల్లి సతీష్, బిక్షపతి, అంజి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ: ప్రత్తిపాటి తోటరాజ రమేష్



చిలకలూరిపేట / జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):జిల్లా ప్రతినిధి ఎన్ వై రాజు) పట్టణంలోని, ప్రత్తిపాటి నివాసం నందు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్లను శుక్రవారం మాజీ మంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తోట రాజా రమేష్ వివిధ హోదాలో ఉన్న నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘ నాయకులు, పాత్రికేయులు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి పర్వదినం వెంకటాద్రిపాలెం లో ఘనంగా నిర్వహించారు

### గోపాలుని, గర్రె, బోడ, నలగాటి వంశస్థులు పాల్గొన్నారు



యర్రగొండపాలెం/ జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):-యర్రగొండపాలెం మండలంలోనివెంకటాద్రిపాలెం గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం నందు ముక్కోటి ఏకాదశి పర్వదినమున, ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ ఆలయము విజయనగర రాజుల కాలంలో నిర్మాణం జరిగింది. సుమారు 500 సంవత్సరాలుగా చెప్పబడిన ఈ పురాతన దేవాలయం లో ప్రధాన అర్చకులు నంబియార్ అను కారంపూడి వంశస్థులు ప్రధాన అర్చకులు, కారంపూడి వెంకటాచార్యులు, 26వ తరం పూజారిగా ఉన్నారు. ఈ ఆలయం శిల్పకళ విజయనగర సామ్రాజ్య శైలిలో ఈ ఆలయ నిర్మాణం శ్రీకృష్ణదేవరాయులు ఆలయం ప్రారంభం గావించారు.





తరువాత ఈ ఆలయం బొమ్మలాపురం జమీందారైనటువంటి రాజా వెంకటాద్రి నాయుడు దగ్గర దివాంజిగా పనిచేస్తున్న గోపాలుని రామరాజు, రాజా వెంకటాద్రి నాయుడు, పైకముతో గోపాలుని రామరాజు పర్యవేక్షణలో నిర్మాణం జరిగింది. అప్పటి కాలంలో శ్రీకృష్ణదేవరాయులు వెంట వచ్చినటువంటి బోడ నలగాటి వంశస్థులు, బోడ వెంకటపతి నాయుడు నలగాటి పెద్ద తిమ్మనాయుడు సైన్యాధిపతులుగా శ్రీకృష్ణదేవరాయులు వెంట వచ్చి శ్రీశైల యాత్రలో భాగంగా ప్రజల రక్షణార్థం లో వీరిని శ్రీశైలం, ఆలాటం, పాలంక క్షేత్రం,శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం పర్యవేక్షణలో భాగంగా వెంకటాద్రి పాలెంలో ఉన్నారు. గోపాలుని రామరాజు వంశము మరియు బోడ నలగాటి వంశస్థులు ఈ ఆలయ నిర్వహణ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ ఆలయము ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు స్వామి వారి దర్శనము జరుగును. ఈ ముక్కోటి ఏకాదశి పర్వదినం నాడు భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## ముందుచూపు, దూరదృష్టితో ప్రజలకోసం పనిచేసే నాయకుడు దొరకడం రాష్ట్రానికి వరం : మాజీ మంత్రి పుల్లారావు.





నాదెండ్ల: / జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): జిల్లా ప్రతినిధి ఎన్ వై రాజు) మండలంలోని తూబాడు, సాతులూరు గ్రామాల్లో ప్రభుత్వం రూ. 10 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్లను పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుతో కలిసి ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.వ్యవసాయంతో పాటు ఇతర ఆదాయ పెంపు మార్గాలపై రైతులు దృష్టి పెట్టాలి గేదెలు, మేకలు, కోళ్ల పెంపకం ద్వారా రైతుల ఆదాయం పెరుగుతుంది - పుల్లారావు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సబ్సిడీ రుణాలు. పథకాలను రైతులు, యువత, మహిళలు సద్వినియోగం చేసుకోవాలి.- పుల్లారావు. సంపద సృష్టి విధానంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, ముందుచూపుతో పనిచేస్తున్నారని, నిత్యం ప్రజలకోసం ఆలోచించే అటువంటి వ్యక్తి రాష్ట్రానికి నాయకుడు కావడం నిజంగా ఏపీకి వరమని మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. శుక్రవారం నాదెండ్ల మండలం సాతులూరు, తూబాడు గ్రామాల్లో కూటమి ప్రభుత్వం రూ.10లక్షల వ్యయంతో రైతులకోసం నిర్మించిన గోకులం షెడ్లను పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుతో కలిసి మాజీ మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాజాగా ప్రారంభించిన గోకులం షెడ్లు కోళ్ల పెంపకం కోసం నిర్మించడం జరిగిందని, స్థానిక రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు వ్యవసాయంలో వినూత్న విధానాలు అవలంభించాలని, నానాటికీ పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం సాయంతో సాగు చేపట్టాలని, తద్వారా అన్నదాతల ఆదాయం పెరుగుతుందన్నారు. కేవలం భూమినే నమ్ముకోకుండా, గేదెలు.. మేకలు.. కోళ్ల పెంపకం లాంటివి చేపట్టాలని, వాటికోసం కేంద్ర ప్రభుత్వం సబ్సిడీపై రుణాలు ఇస్తోందన్నారు. ఇటువంటి వాటిని ఆచరణలో పెట్టడం ద్వారా రైతులు అదనపు ఆదాయార్జన దిశగా ఆలోచించాలని పుల్లారావు సూచించారు. గత ప్రభుత్వం ధాన్యం సేకరణలో కూడా అవినీతికి పాల్పడిందని, కూటమి ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు జరిపి, రైతులకు సకాలంలో డబ్బు చెల్లించిందన్నారు. ప్రతి కుటుంబం ఆదాయం పెంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని, ముందుచూపు.. దూరదృష్టి ఉన్న చంద్రబాబు రాష్ట్రానికి నాయకుడు కావడం నిజంగా ప్రజలకు వరమని మాజీ మంత్రి చెప్పారు. కేంద్రప్రభుత్వం ఎం.ఎస్.ఎమ్.ఈ (%వీ.ా.వీ.జు%) లో భాగంగా 12 పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిలో భాగంగా కనిష్ఠంగా రూ.10లక్షల నుంచి, గరిష్ఠంగా రూ.5 కోట్లవరకు సెక్యూరిటీలేని రుణాలు అందిస్తోందన్నారు. అటువంటి వాటిని సద్వినియోగం చేసుకుంటే గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని, రైతులు ఆర్థికంగా స్థిరపడతారని మాజీమంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ... దాదాపు రూ.10లక్షల ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులతో నిర్మించిన గోకులం షెడ్లను శాసనసభ్యులు పుల్లారావు గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులు ఈ షెడ్లను సద్వినియోగం చేసుకొని, అదనంగా ఆదాయం పొందాలన్నదే ప్రభుత్వ సదుద్దేశమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు ద్వామ పీడి యం.సిద్దలింగమూర్తి, జనసేన కన్వీనర్ తోట రాజా రమేష్, నియోజకవర్గ సమన్వయకర్త సదాశివరావు గారు, మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, నాదెండ్ల మండలం ఎం ఆర్ ఓ వెంకట రమణ గారు , నాదెండ్ల మండలం ఎమ్ పి డి ఓ స్వరూపరాణి గారు, నాదెండ్ల ఎమ్ పి పి తలతోటి రాణి గారు పలువురు పాల్గొన్నారు.

## గత బి.ఆర్.ఎస్ పాలకులు రైతులకు పది సంవత్సరాల్లో మేలు చేసింది ఏమిటి....

### రైతులు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదు....



జగిత్యాల జిల్లా ప్రతినిధి:/ జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):సదర్మాట్ వద్ద గేట్ల నిర్మాణం కారణంగా గోదావరి నదిలో నీటిమట్టం తగ్గి జగిత్యాల జిల్లా,ధర్మపురి నియోజకవర్గ రైతుల సాగుకు ఇబ్బంది కలుగుతుందని ఇటీవల రైతులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి రైతు సాగుకు ఎటువంటి ఇబ్బందులూ కలగకూడదనే



ఉద్దేశ్యంతో శుక్రవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముక్కోటి ఏకాదశి పర్వదినం అయినప్పటికీ ఉదయాన్నే ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారినీ దర్శించుకొని హైదరాబాద్ వెళ్లి రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో కలిసి ప్రత్యేకంగా వారితో సమావేశమై రైతుల పరిస్థితినీ వివరించి గోదావరిలో ఒక టిఎంసి నీటిని విడుదల చేయాలని కోరారు. అనంతరం సి.ఎల్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ సదర్మాట్ వద్ద గేట్ల నిర్మాణం మరియు ఇతరత్రా కారణాల వల్ల గోదావరిలో నీరు లేక నది పై,లిఫ్ట్ లపైన ఆధారపడి పంటలు సాగు చేసుకునే రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఈ నెల 3 వ తేదిన రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని,అనంతరం ఈ నెల 8 వ తేదిన జిల్లా కలెక్టర్ తో సమావేశమై సాగు నీటి విడుదల పై చర్చించి గోదావరి లిఫ్ట్ లపై ఆధారపడి సుమారు 12 వేల ఎకరాల ఆయకట్టు సాగు చేయడం జరుగుతుందని తెలపడం జరిగిందని,ఎప్పటికప్పుడు ఇట్టి సమస్యను సమీక్షిస్తూ ఇరిగేషన్ మంత్రితో,ఇరిగేషన్ ఉన్నత అధికారులతో మాట్లాడటం జరుగుతుందని అందులో భాగంగా శుక్రవారం జల సౌధలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో కలిసి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో, ఇరిగేషన్ అధికారులతో కలిసి సమావేశమవ్వడం జరిగిందని, మంత్రి దీనిపై సానుకూలంగా స్పందించి ఈ రోజు సాయంత్రం నీటి విడుదల చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని,లిఫ్ట్ పై ఆధారపడి సాగు చేసుకునే రైతులకు ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఇది ఒక శుభవార్త వంటిదని,గత బి.ఆర్.ఎస్ పాలకులు తలపున గోదావరి ఉన్న,మేడారం రిజర్వాయర్ ఉన్న ఇక్కటి ప్రాంత నీటిని సిరిసిల్ల సిద్దిపేటకు తరలించారు తప్ప రైతుల సాగు నీటి విషయంలో శాశ్వత పరిష్కారం చూపలేదని,రోళ్ళ వాగును 2016 లో 60 కోట్లతో ప్రారంభించి దాని అంచనా వ్యయాన్ని 140 కోట్లకు పెంచారు తప్ప దాని పూర్తి చేయలేదని,గత ప్రభుత్వంలో ఒక విప్ గా మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ మేడారం ద్వారా మన నీటిని హరీష్ రావు దోచుకెళుంటే ప్రేక్షక పాత్ర వహిస్తూ ఉన్నాడని,రోళ్ల వాగు పూర్తి చేయడానికి ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకరాలేక పోయారని,రంగధాముని చెరువు వద్ద రిజర్వాయర్ ఏర్పాటు చేసి గొల్లపెల్లి, పేగడపెల్లి,వెల్గటూర్ గ్రామాలకు సాగు నీరు అందించే ప్రయత్నం చేయలేదని,గత పది సంవత్సరాల బి.ఆర్.ఎస్ హయంలో రైతులకు చేసిన మేలు ఏమిటో చెప్పలని, రైతుల పై ఇప్పుడు కపటప్రేమ చూపిస్తూ రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తే ఎవ్వరూ నమ్మే స్థితిలో లేరని,రైతులు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని తెలిపారు.

## ఆ దేవదేవుడి ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఎల్లవేళలా ఉండాలి.... ప్రభుత్వ విప్ అడ్లూరి



జగిత్యాల జిల్లా ప్రతినిధి:/ జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా శుక్రవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎంపీ గడ్డం వంశి,రామగుండం ఎమ్మెల్యే మాక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలసి ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయాన్ని సందర్శించి స్వామి వారికి నిర్వహించిన పూజాది కార్యక్రమాలలో పాల్గొన్నారు,అనంతరం ఉదయం 5 గంటలకు ఆలయ అర్చకులు వేద పండితుల మంత్రోచ్చారణలు,మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారి వైకుంఠ ద్వారం ద్వారా తెరిచి స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకోవడం చాల సంతోషంగా ఉందని,ఆ దేవ దేవుడి ఆశీస్సులు,ధర్మపురి నియోజకవర్గ ప్రజానీకం పైన తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చే విధంగా ఆ భగవంతుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శక్తిని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## ఆత్మకూర్ మున్సిపల్ పట్టణంలో నీటి కొరత ఎమ్మెల్యేకు,మున్సిపల్ అధికారులకు విన్నపం మాజీ వార్డ్ మెంబర్ గడ్డమీది శ్రీనివాస్ ముదిరాజ్




ఆత్మకూరు మండల ప్రతినిధి// జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపల్ నాయకులకు విజ్ఞప్తి.. రామన్ పాడు పంపు హౌసు నుండి ఆత్మకూరు కు వచ్చే నీరు ఇప్పుడు పల్లెలకు పంపియడం వల్ల ఆత్మకూరు ప్రజలు నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఎర్రగట్టు పంపు హౌస్ నుండి వచ్చే నీరు ముమ్మాటికీ సరిపోవడం లేదు.3 రోజులు అయినా నీరు రాకపోవడం చాలా బాధాకరం .ప్రజలకు సమయానికి నీరు లేక ఇబ్బందికి గురౌతున్నారు.ఇట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మనకి ఎప్పటిలాగే రామన్పాడు పంపు హౌజు నుండి నీటిని సప్లై చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.కట్ట కింద పల్లెలకు ప్రభుత్వం నుండి కొత్త పంపు హౌజు ఏర్పాటు చేయించాల్సిందిగా మనవి. అదే విధంగా ఈ విషయాన్ని శుక్రవారం ఆత్మకూరు మున్సిపల్ కేంద్రానికి పలు అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది. కనుక ఇట్టి సమస్యను పరిష్కరించాలని మాజీ వార్డ్ సభ్యుడు గడ్డమీది శ్రీనివాస్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.

## పల్నాడులో తాగునీటి సమస్యను తీర్చే ' వాటార్ గ్రిడ్ ' ఏర్పాటులో మరో ముందడుగు

**రూ. 1200 కోట్లతో ప్రాజెక్టు నిర్మాణానికి ఆన్ లైన్ విధానంలో టెండర్లకు ఆహ్వానం**

**-ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం**

**-ఫలిస్తున్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కృషి**

**-సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, అధికారులకు ధన్యవాదాలు తెలిపిన ఎంపీ లావు**



నరసరావుపేట:/ జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): జిల్లా ప్రతినిధి ఎన్ వై రాజు)పల్నాడు ప్రాంతంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూట్కపే దిశగా నిర్మించబోయే వాటర్ గ్రిడ్ పథకంలో మరో ముందడుగు పడింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిధులతో నిర్మించే ఈ జల ప్రాజెక్టుకు రూ.1200 కోట్లతో ఆన్ లైన్ విధానం (ఈ - ప్రొక్యూర్మెంట్) లో టెండర్లకు ఆహ్వానిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 10 వ తారీకు నుండి 24 వ తారీకు మధ్యాహ్నం 3 గంటల లోపు..%షష్.వఅనవతీ.ఖజూవజూతీశీఎబతీవఎవత్.స్త్రశీజ్.అఅ% టెండర్ లు వేసేందుకు ప్రభుత్వం పిలుపునిచ్చింది. ఈ ప్రాజెక్టు లో,, నాగార్జున సాగర్ నుండి నీటిని సేకరించి,, దగ్గరలో శుద్ధ జల కేంద్రాన్ని నిర్మించి, నీటిని ఫిల్టర్ చేస్తారు, పైప్ లైన్ ల నిర్మాణం ద్వారా ఈ నీటిని గ్రామాలకు, పట్టణాలకు తరలించి.. ఓవర్ హెడ్ ట్యాంక్ ల్లో నింపుతారు. ఈ నీటిని ఓవర్ హెడ్ ట్యాంక్ ల నుండి ప్రతీ ఇంటికీ సరఫరా చేస్తారు. ప్రస్తుతం జలజీవన్ మిషన్, అమృత దార ద్వారాఇట్కు ప్రతీ ఇంటికి కుళాయి ఏర్పాటు ద్వారా నీటిని ప్రతి ఇంటికి అందించే లక్ష్యంతో ఉన్నప్పటికీ.. బోర్లు వేసినా నీరు పడక కొన్ని ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టు అంతగా ముందుకు సాగటం లేదు,, కానీ వాటర్ గ్రిడ్ పథకం ద్వారా పరిపూర్ణంగా నీటిని అందజేయవచ్చు, అలాగే ఫ్లోరైడ్ సమస్యకు కూడా పరిష్కారం లభిస్తుంది. దీని నిర్మాణం కోసం 2019 నుంచి టిడిపి ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అవిరామంగా కృషి చేస్తూనే ఉన్నారు. కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వాలు వద్ద ఈ జల ప్రాజెక్టు గురించి విజ్ఞప్తి చేస్తూనే ఉన్నారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టులో మరో ముందడుగు పడి టెండర్లు ఆహ్వానించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, సంబంధిత అధికారులకు ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు ధన్యవాదాలు తెలియజేశారు.

## 15 పేద కుటుంబాలకు 18 రకాల పలసరుకులు పంపిణీ



గూడూరు,/ జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): తిరుపతి జిల్లా, గూడూరు ప్రగతి సేవా సంస్థ జనవరి 12వ తేది మన సంస్థ "5వ వార్షికోత్సవం" సందర్భంగా జనవరి 1వ తేది నుంచి 12వ తేది వరకు "ప్రగతి వారోత్సవాలు" ఘనంగా నిర్వహిస్తున్నాం .ఆ కార్యక్రమాలలో భాగంగా కీర్తిశేషులు శ్రీ పొణకా ఆదిశేషారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పొణకా మల్లికార్జున రెడ్డి సహకారంతో 10వ తేదిన శుక్రవారం ఉదయం 10:30 గంటలకు గూడూరు బాలాజీ నగర్ లోని ప్రగతి కార్యాలయం నందు పేదలైన 15 కుటుంబాలకు18 రకాల పలసరుకులను సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తినుబండారాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి దాతగా వ్యవహరిస్తున్న పొణకా మల్లికార్జున్ రెడ్డి కుటుంబం సుభిక్షంగా ఉండాలని కోరుతూ, భవిషత్ మరిన్ని కార్యక్రమం లకు సహకరించాలని కోరారు. అలాగే ప్రగతి సేవా సంస్థ చేస్తున్న కార్యక్రమాలకు వెన్నుదన్నుగా ఉన్న దాతలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు .ఈనెల 12వ తేదీ జరిగే వార్షికోత్సవంలో అందరూ పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సెక్రటరీ జి. చంద్రశేఖర్ , ట్రెజరర్ కాటూరి శ్రీనివాసులు ,కార్యవర్గ సభ్యులు టీచర్ మామడూరు రాధయ్య ,కె ఆర్ ఎం , కుమార్ నాయుడు , గాయత్రి స్కూల్ కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి ,పయ్యావుల మురళి నాయుడు ,రిటైర్డ్ ఎస్సై ప్రభాకర్ ,శ్యామ్ , కోట వెంకటేశ్వర్లు , పిల్లెల శ్రీనివాసులు , రాఘవ , గోల్డ్ షాప్ మల్లికార్జున్ , లలిత బ్రాండ్ వెంకటేశ్వర్లు , ఆక్వా రమేష్ , డిష్ నాగరాజు , కృష్ణారెడ్డి , సంచి ముని ప్రసాద్ , కోట శ్రీధర్ ,నాగేంద్ర, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పొణకా శివకుమార్ రెడ్డి, దేవసేనమ్మ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన ప్రగతి సేవా సంస్థ



గూడూరు, / జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ జేయడానికి ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, ప్రగతి సేవా సంస్థ కుటుంబ సభ్యులు ప్రముఖ పారిశ్రామికవేత్త పొణకా శివకుమార్ రెడ్డి, దేవసేనమ్మ దంప తులను కలవడం జరిగింది .ఈ సంద ర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశే ఖర్ మాట్లాడుతూ గూడూరు మున్సి పల్ చైర్మన్ గా శ్రీమతి పొణకా దేవసే నమ్మ ఎనలేని సేవలు చేసి ఆపదవికి వన్నెతెచ్చారని అలాగే పారిశ్రామికవేత్తగా గూడూరుకు తన సొంత నిధులతో ఎన్నో సేవా కార్యక్ర మాలు చేసిన పొణకా శివకుమార్ రెడ్డి ద్వారా మరిన్ని సేవలు పొంది గూడూరు ప్రాంత వాసులకు లబ్ధి చేకూరాలని అభిలషించారు. శివకు మార్ రెడ్డి, దేవసేనమ్మ లు మాట్లాడు తూ ఐదు వసంతాలు పూర్తి చేసుకో బోతున్న ప్రగతి సేవా సంస్థకు శుభా కాంక్షలు తెలియజేస్తూ గూడూరు పట్టణంలో స్వచ్ఛంద సేవా సంస్థగా అనతి కాలంలోనే అన్ని వర్గాల ప్రజ లకు వివిధ రకాల సేవలు చేస్తున్న ప్రగతి సేవా సంస్థ దిన దినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## ఉన్నత లక్ష్యంతో విద్యార్థులు..విద్య నభ్యసించాలి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, ఊరికి మంచి పేరు తేవాలి.

**ముందస్తు సంక్రాంతి సంబరాల్లో మట్టం శ్రావణి రెడ్డి**

**తిరుపతి జిల్లా,గూడూరు**



గూడూరు, / జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యనభ్య సించి పాఠశాలకు,ఉపాధ్యా యులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని టిడిపి తిరుపతి పార్లమెంటు మహిళా ప్రధానకార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు.గురువారం గూడూరు మున్సిపల్ పరిధిలోని చెన్నూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు టీ. బాలనాగమ్మ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు, రంగవల్లులు, భోగిమంటలు వేయడం, గాలిపటాలు ఎగరేయడం క్రీడ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు పాఠశాల పూర్వ విద్యార్థి తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు మట్టం శ్రావణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రావణి రెడ్డి మాట్లాడుతూ చెన్నూరు పాఠశాలకు అత్యంత గొప్ప పేరు ఉన్నదని ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు



ఉన్నత స్థాయిల్లో ఉన్నారని ఇటు చదువుల్లోను, అటు క్రీడా రంగాల్లో రాణించిన చరిత్ర ఈ పాఠశాలకు ఉన్నదని ఈ పాఠశాలలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు చక్కగా పనిచేస్తున్నారని వారి నుండి జ్ఞానాన్ని మీరు పొందాలని, క్రమశిక్షణతో మెలిగి విద్యాబుద్ధులు నేర్చుకొని మంచి భావిభారత పౌరులుగా విద్యార్థులు ఎదగలన్నారు. అనంతరం శ్రావణి చేతుల మీదగా ముగ్గుల పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన వారికి, పాల్గొన్న వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగినది.మట్టం శ్రావణి రెడ్డి నీ పాఠశాల సిబ్బంది శాలువా, పూలమాలతో సత్కరించి మెమొంటోను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ చిరంజీవి, ఎస్.కె సందాని,పి. శంకరయ్య, కె శ్రీనివాసరావు ఏ రాజశేఖర్, పి శ్రీవాణి, జె.లోకే శ్వరి, ఎం.రాఘవేంద్రరావు, ఎం. మల్లికార్జున, సిహెచ్, నజీర్ సిహెచ్.గోపి ,ఎస్.కె జమీల తదితరులు పాల్గొ న్నారు.

## నీకు మతి భ్రమించిందా.. చింత?



గూడూరు,/ జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): తిరుపతి జిల్లా, గూడూరు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎం పి చింత మోహన్, గూడూరు నియోజకవర్గం ఇంచార్జి కాంగ్రెస్ నాయకుడీగా నిన్ను సూటిగా ప్రశ్నస్తున్నా నాకు సమాధానం చెప్పు అని గూడూరు నుండి కాంగ్రెస్ నాయకుడు పరిమళ వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ నీవు 8వ తారీకు న తిరుమల మృతుల విషయంలో టిటిడి ఉద్యోగస్తులకు సంబంధం లేదు అని స్టేట్మెంట్ ఇచ్చినావు నీకు మతిభ్రమించిందా? నీ ఇష్టం వచ్చినట్లుగా స్టేట్మెంట్లు ఇస్తున్నావు, మీరు ఆరుసార్లు ఎంపీ గాను రెండుసార్లు కేంద్రమంత్రిగాను పనిచేసిన అనుభవం ఉన్నదికదా? మరి ఎందుకు మీకు తిరుపతి ఎంపీపదవి.మీ పదవి కాలం లో ఐదు నియోజకవర్గాలు ఉన్న ఏ గ్రామంలోనైనా ఒక కాంగ్రెస్ కార్యకర్తకు కూడా కనబడకుండా ఉన్నారు. వారిని ఏనాడైనా పలకరించి నారా? కేంద్ర మంత్రి అనే సాకులతో కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారు. నీవల్ల కాంగ్రెస్ పార్టీ అట్టడుగు స్థాయికి పడిపోయింది. టీటీడీ తొక్కిసలాట పై టీవీలు ఘోషిస్తుంటే నీవు మాత్రం పనికిమాలిన స్టేట్మెంట్లు ఇస్తున్నావు. తిరుపతి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బాల గురవ బాబు కాలికి బలపం కట్టుకొని పార్టీ బలోపేతం కొరకు అతను నిద్రపోకుండా పనిచేస్తున్నారు. మిగిలిన ఇంచార్జ్ లను పరుగులు పెట్టిస్తున్నారు నీవు మాత్రం ఒక రోజు విశాఖపట్నం, ఇంకో రోజు విజయవాడ, గుంటూరు అంటూ స్టేట్మెంట్ ఇచ్చి కాలం వెలదీస్తున్నారు. ఇలా అయితే పార్టీ ఎలా డెవలప్ అవుతుంది, ఇకనైనా తమ పోకడను మార్చుకొని కాంగ్రెస్ కార్యకర్తలందరిని ఒక తాట పైకి తెచ్చి పార్టీని బలోపేతం చేయండి అందరూ సంతోషపడతారు. పనిచేసే కార్యకర్తలను కలుపుకొని ముందుకు వెళితే పార్టీ గుర్తిస్తుంది లేకపోతే కాలంలో కలిసిపోతారు జాగ్రత్త. అని గూడూరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు పరిమళ వెంకటేశ్వర రావు ఘాటుగా మాజీ ఎం పి చింత మోహన్ హెచ్చరించారు.

## తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట/ జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): జిల్లా ప్రతినిధి ఎన్ వై రాజు) తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర 2025వ క్యాలెండర్లను శు క్రవారం ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ వారి నివాస గృహంలో ఆవిష్కరించారు. అతి తక్కువ కాలంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం పలు సేవా కార్యక్రమాలతో పాటు, పాత్రికేయుల హక్కుల కోసం కృషి చేస్తున్నారని అన్నారు. మునుముందు మంచి కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘ నాయకులు, పాత్రికేయులు నాయకులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు చర్యలు తీసుకోండి సారూ!



నాయుడుపేట మున్సిపాలిటీ,/ జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):వింత వ్యాధులు, విష జ్వరాలుతో నాయుడుపేట పట్టణ ప్రజలు ఒక్కొక్కరిగా హాస్పిటళ్ళు పాలవుతున్నారు. నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో దోమలు నివారణకు మున్సిపల్ కమీషనర్ తగిన చర్యలు తీసుకోవాలని భాదితులు అంటున్నారు.. చిన్న పిల్లలు సైతం దోమలు బారిన పడి అనారోగ్యపాలవుతున్నారని, తల్లిదండ్రులుగా కన్న పిల్లలను చూసి తట్టుకోలేకపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే నెల్లూరు, తిరుపతి, చెన్నై ప్రాంతాలలో కార్పోరేట్ వైద్యం తీసుకుంటున్న నాయుడుపేట ప్రాంత భాదితులు చాలా మంది ఉన్నారని తెలిపారు. కష్టపడి సంపాదించుకున్నదంతా హాస్పిటళ్ళకే పెట్టేస్తున్నామని, తమలాంటి కష్టాలు మరొకరు పడకూడదంటే మురికివాడలు, డ్రైనేజీలు తరచు శుభ్రపరచాలని కమీషనర్ ని భాధితుల బంధువులు కోరుతున్నారు.

## రోళ్ళ వాగు ప్రాజెక్టు మీరు పూర్తి చేసి ఉంటే రైతులకు సాగునీరు కష్టాలు వచ్చేవా...

జగిత్యాల జిల్లా ప్రతినిధి:/ జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):ధర్మపురి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం రోజున ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.మండల అధ్యక్షులు సంగన బట్ల దినేష్ మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాలలో రైతులను మోసం చేసిన మీరు మాట్లాడితే ఎలా!మిల్లర్లతో కుమ్మక్కై వడ్లకొనుగోలు కేంద్రాలలో వడ్లు కటింగ్ చేసి దోచుకున్నది బి.ఆర్.ఎస్ హయంలోని పాలకులు కాదా,రోళ్లవాగు ప్రాజెక్టు మీరు పూర్తి చేసివుంటే రైతులకు సాగునీరు కష్టాలు వచ్చి ఉండేవా ,రైతుల పక్షపాతి మా నాయకుడు కాబట్టే 3సార్లు తాగునీటి పారుదల శాఖ మంత్రిని కలిశారు.రైతులకు నీరు విడుదల చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరిన వెంటనే సానుకూలంగా స్పందించి అధికారులకు నీటి విడుదలకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి మరియు విప్ లక్ష్మణ్ కుమార్ కి,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంఘ నరసింహులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అప్పం తిరుపతి మరియు కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



ఆత్మకూరు మండల ప్రతినిధి / జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా"వాకిటి శ్రీహరి. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ ఏర్పాటుచేసిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల భాగంగా శుక్రవారం నూతన ఆక్సీజన్ పార్క్ ను, మున్సిపల్ పార్క్ ను, స్ట్రీట్ లైట్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిడి శ్రీహరి. అదేవిధంగా కళ్యాణ లక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్ పరమేష్, మాజీ మండల అధ్యక్షుడు రహమతుల్ల, మక్తల్ నియోజకవర్గ మాజీ యువజన అధ్యక్షుడు తులసీ రాజ్, ఆత్మకూర్ టౌన్ అధ్యక్షుడు నల్లగొండ శీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, విజయలక్ష్మి, ఆత్మకూర్ కాంగ్రెస్ మైనార్టీ యూత్ అధ్యక్షుడు ఎండి రఫీక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టం నీకు చుట్టం కాదు: సురేష్ బాబు.



నాయుడుపేట,/ జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): ఒక దినపత్రికలో తిరుపతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేస్తున్న నాయుడుపేటకు చెందిన బల్లి సురేష్ బాబుపై నాయుడుపేట టౌన్ సి ఐ బాబి పరోక్షంగా హత్యాప్రయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. దీనిపై ఇప్పటికే తిరుపతి జిల్లా ఎస్పీ కి సురేష్ బాబు ఫిర్యాదు చేయడం జరిగింది. అంతేకాక దాడిపై నాయుడుపేట టౌన్ పోలీస్ స్టేషన్ కి ఆర్ టి ఐ ధరఖాస్తును కూడా భాధితుడు పంపియున్నాడు. చట్టాన్ని అనుసరించాల్సిన ఖాకీలే చట్టాన్ని చుట్టంలా అడ్డం పెట్టుకుని చంపించే ప్రయత్నం చేశారని, గాయాలతో త్రుటిలో తప్పించుకున్నానని, జీవితంలో తనపై ఎప్పుడు ఇలాంటి సంఘటనలు జరగలేదని చెప్పాడు. నాయుడుపేట టౌన్ సి ఐ బాబి, డి ఎస్ పి చెంచుబాబు ఈ నెలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమీషన్ కి హాజరవ్వాలని, అక్కడ ఖచ్చితంగా నాయుడుపేట పోలీసులు గతంలో చేసిన అక్రమాలు, అన్యాయాలు భయటపడతాయనే ఉద్దేశ్యంతో సురేష్ బాబుతో పాటు కమీషన్ కు ఫిర్యాదు చేసిన వ్యక్తిని కూడా చంపించే ప్రయత్నం జరిగిందని అన్నాడు. ప్రజలను కాపాడాల్సిన పోలీసుల్లో ప్రజల ప్రాణాలను హరించాలని చూసే ఇలాంటి ఖాకీలను క్షమించేదే లేదని, సి ఐ బాబి తమపై హత్యాప్రయత్నం చేయించలేదని నిరూపించుకోవాలని సురేష్ బాబు ఖలాఖండుగా చెప్తున్నాడు. ఒక మనిషిని చంపించే అధికారం సి ఐ బాబికి ఎవరిచ్చారన్నారు. తనలాగే నాకు భార్యాపిల్లలున్నారని, పొరపాటున నేను చనిపోయివుంటే నా కుటుంబానికి దిక్కెవరని ప్రశ్నిస్తున్నాడు. న్యాయం జరగకపోతే న్యాయస్తానంలోనే తేల్చుకుంటానని భాధితుడు అంటున్నాడు. సి ఐ బాబి ఖాకీని అడ్డంపెట్టుకుని చేసిన, చేస్తున్న అరాచకాలను బట్టభయలు చేసి న్యాయస్థానం ముందు నిలబెట్టడమే నా కర్తవ్యమని, ఇలాంటి వ్యక్తులు ఈ సమాజానికి చాలా ప్రమాదమని కూడా అన్నాడు.

# రోళ్ళ వాగు ప్రాజెక్టు మీరు పూర్తి చేసి ఉంటే రైతులకు సాగునీరు కష్టాలు వచ్చేవా...



జగిత్యాల జిల్లా ప్రతినిధి: / జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): ధర్మపురి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం రోజున ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.మండల అధ్యక్షులు సంగన బట్ల దినేష్ మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాలలో రైతులను మోసం చేసిన మీరు మాట్లాడితే ఎలా!మిల్లర్లతో కుమ్మక్కై వడ్లకొనుగోలు కేంద్రాలలో వడ్లు కటింగ్ చేసి దోచుకున్నది బి.ఆర్.ఎస్ హయంలోని పాలకులు కాదా,రోళ్లవాగు ప్రాజెక్టు మీరు పూర్తి చేసివుంటే రైతులకు సాగునీరు కష్టాలు వచ్చి ఉండేవా ,రైతుల పక్షపాతి మా నాయకుడు కాబట్టే 3సార్లు తాగునీటి పారుదల శాఖ మంత్రిని కలిశారు.రైతులకు నీరు విడుదల చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరిన వెంటనే సానుకూలంగా స్పందించి అధికారులకు నీటి విడుదలకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి మరియు విప్ లక్ష్మణ్ కుమార్ కి,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంఘ నరసింహులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అప్పం తిరుపతి రవి మరియు కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# 39 పాఠశాలలకు వంట పాత్రల పంపిణీ... విద్యార్థుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ద్వేయం ..ఏఎంసీ చైర్మన్



జగిత్యాల జిల్లా ప్రతినిది/ జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): మండలంలోని 39 ప్రభుత్వ పాఠశాలలకు వంట పాత్రలు ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు వెల్గటూర్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాడి గోపిక జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ విద్యార్థులు కృషి కోసం పనిచేస్తుందని అన్నారు. ఇప్పటివరకు గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఎప్పుడు వంట పాత్రలను పంపిణీ చేయలేదని , కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వంట పాత్రలను పంపిణీ చేయడం హర్షినియంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, మండల విద్యాధికారి భోనగిరి ప్రభాకర్, సూపరిండెంట్ సూర్యారావు, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, చంద్రకళ, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ ప్రసాద్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, ఎండపల్లి ప్యాక్స్ చైర్మన్ గూడ రాంరెడ్డి , మాజీ ఎంపిటిసి రంగు తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్ ,మాజీ ఉప సర్పంచ్ గుండాడి సందీప్ రెడ్డి, సింగటి వెంకటస్వామి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి రమేష్ , బీసీ సెల్ అధ్యక్షుడు ఉదయ గౌడ్ , కుస లక్ష్మణ్, ఇంజపూరి రాకేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఆర్ బి హెచ్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



కాకినాడ జిల్లా పిఠాపురం/ జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ క్రింది అంశాలలో పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, సాంప్రదాయ పండుగ ప్రత్యేకత, మధ్యము డ్రగ్స్ వినియోగం యువత పై ప్రభావం, సాంప్రదాయ వస్త్ర దారుణ పోటీ, జానపద,దేశభక్తి గేయాలు, రంగుల పోటీలు, మ్యూజికల్ చైర్స్ ఉత్సాహంగా యువత పోటీల్లో పాల్గొన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు జరిగిన సభకు వి కేశవరావు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ పాశ్చాత్య పోకడలు తో యువత తమ సంస్కృతి సాంప్రదాయాలను మరిచిపోకూడదని ఈ సంక్రాంతి సెలవులు ఆనందంగా గడపడంతో పాటు ది. 20-1-2025 నుండి జరగబోయే ప్రీ ఫైనల్ పరీక్షలకు సన్నద్ధం కావాలని బాగా రాసి కళాశాల ప్రతిష్టను నిలబెట్టాలని కోరారు. విజేతలకు బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ లెక్చరర్స్ ఎం సుందరయ్య, హుస్సేన్ మోహిద్దీన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి కాశీ విశ్వనాథం, డా. శారద, ఆఫీస్ హెడ్ పి సురేష్ ఇతర అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సాంప్రదాయ ప్రకారంగా కళాశాలలో భోగి మంట వేసి అంతా ఆనందంగా పండుగ జరుపుకున్నారు. వ్యాసరచన పోటీలో నూకాంబిక సీఈసీ, ఎం అలేఖ్య సెకండ్ బైపిసి, నిహారిక సెకండ్ ఇయర్ సీఈసీ, టి లక్ష్మి శ్రీ సెకండ్ ఇయర్ ఎంపిసి, రంగుల పోటీల్లో సిహెచ్ వెంకటలక్ష్మి సెకండ్ ఇయర్ సెరికల్చర్, విజయవాణి సెకండ్ ఇయర్ సెరికల్చర్, సత్య సెకండ్ ఇయర్ బైపిసి, షర్మిల సెకండ్ ఇయర్ బైపిసి, వస్త్రధారణ పోటీల్లో గ్లోరీ ఫస్ట్ ఇయర్ సి ఈ టి, సత్య సెకండ్ ఇయర్ బైపిసి, బి రాహుల్ సెకండియర్ బైపిసి, రమణ సెకండియర్ సిఇసి విజేతలుగా నిలిచారు.

# రాంపల్లి లో మినీ గోకులం ప్రారంభం.



తుగ్గలి / జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): పల్లె పండుగ క్రింద మంజూరైన సిమెంట్ రోడ్లను టిడిపి మండల కమిటీ అధ్యక్షులు తిరుపాల్ నాయుడు, జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీఓ హేమచంద్ర శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టిడిపి మండల కమిటీ అధ్యక్షులు తిరుపాలు నాయుడు మాట్లాడుతూ పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు పల్లె పండగలో భాగంగా సిమెంటు రోడ్లు గోకులం షెడ్లను జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద నిర్మించడం జరిగిందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యామ్ కుమార్ అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ ప్రదీప్ కుమార్, టిడిపి నాయకులు శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్ జయరాముడు, ఫీల్డ్ అసిస్టెంట్ హేమాద్రి నాయుడు, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సుడిగాలి పర్యటన శాసనసభ్యులు అశోక్ రెడ్డి, ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు





యర్రగొండపాలెం/ జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):యర్రగొండపాలెం నియోజకవర్గంలోని దోర్నాల మండలంలో అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా సుడిగాలి పర్యటన చేసిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ , శాసనసభ్యులు అశోక్ రెడ్డి, ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న విద్యుత్ శాఖ మంత్రివర్యులు దోర్నాలలో గోకులం షెడ్ ను ప్రారంభించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అత్యవసరంగా ఎక్కడైతే రోడ్ల అవసరమై ఉన్నదో అక్కడ సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టింది అందులో భాగంగా అయినముక్కల గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన చేశారు. తర్వాత మోట్లలో శ్రీ సిద్ది మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం మోట్ల సమీపంలోని మల్లికార్జున పురం గిరిజన గూడెంలో చెంచు, గిరిజన ప్రజలకు విద్యుత్ అందించి వారి సమస్య తీర్చడంతో పాటు చెంచు, గిరిజన ప్రజల సమస్యలను మంత్రి నేరుగా మాటామంతి కార్యక్రమం ద్వారా తెలుసుకున్నారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ గిరిజన గూడాలల్లో మీకు ఏ సమస్యలు ఉన్నాగాని వెంటనే నాకు తెలియజేస్తే వాటిని సత్వరమే పరిష్కరిస్తానని, ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని గిరిజన ప్రజలకు హామీ ఇచ్చారు. శాసనసభ్యులు అశోక్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ శాఖ మంత్రి మీ దగ్గరికి వచ్చి ప్రత్యక్షంగా మీ సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే బాధ్యతను ఇన్చార్జికి అప్ప చెప్పటం చాలా సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనుల కోసం ప్రత్యేకంగా ఎక్కువ సంఖ్యలో నిధులు రావడం గిరిజన గూడాలలో మౌలిక వసతులు, వారికి 365 రోజులు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులను విడుదల చేసింది. వారిని అన్ని విధాలుగా ఆదుకోవడానికి తగిన వసతులు కల్పించాలని ఉద్దేశంతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేశారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో పాటు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి,యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు.కార్యక్రమంలో జిల్లా అధికారులు, అధిక సంఖ్యలో గిరిజన ప్రజలు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పేదలకు మూడు సెంట్ల స్థలాలు ఇవ్వాలి .. తహశీల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న - సిపిఐ మండల కన్వీనర్ సుల్తాన్...



తుగ్గలి/ జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): గ్రామాల్లో నిరుపేద కుటుంబాలకు ఇల్లు స్థలాలు ఇవ్వాలని సిపిఐ మండల కన్వీనర్ సుల్తాన్ డిమాండ్ చేశారు. శుక్రవారం తుగ్గలిలో సిపిఐ ఆధ్వర్యంలో నిరుపేదల ఇల్లు స్థలాల కోసం బస్టాండ్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కన్వీనర్ సుల్తాన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు ప్రకారంగా పట్టణంలో రెండు సెంట్లు,గ్రామాలలో మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇచ్చి పక్క గృహాలు మంజూరు చేయాలన్నారు.ఇల్లు నిర్మిస్తున్న వారికి ఐదు లక్షలు ఇవ్వాలన్నారు.అలాగే రీసర్వేస్ చేసేటప్పుడు రైతులు అనుమతి తప్పనిసరి అన్నారు,రీ సర్వే పేరుమీదఎక్కడైనా తప్పు జరిగితే కమ్యూనిస్టు పార్టీ తరఫున వచ్చి రీ సర్వే జరగకుండా అపుతామని రెవెన్యూ అధికారులకు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. అనంతరం ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన సిపిఐ నాయకులు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి నాగరాజు, చదువుల కాశి, సిపిఐ మారేళ్ళ సహాయ కార్యదర్శి వీరయ్య గౌడ్,సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు నరసింహులు, రాంపల్లి సహాయ కార్యదర్శి రంగడు, సిపిఐ సీనియర్ నాయకులు లాలప్ప, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు వినోద్,ముక్కెళ్ళ శాఖ కార్యదర్శి గిడ్డయ్య, బొందిమడుగుల శాఖ కార్యదర్శి మా భాషా, గిరిగేట్ల హమాలీ సోదరులు పాల్గొన్నారు.

# అనసూయ జూనియర్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు.



తుగ్గలి / జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): మండల కేంద్రమైన తుగ్గలి లోనే అనసూయ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు అనసూయ విద్యాసంస్థ అధినేత గుర్రాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సంప్రదాయాలను నేటి యువత మర్చిపోకుండా ఉండేందుకు పండగలు ప్రాధాన్యత గురించి వివరిస్తున్నామన్నారు. భోగి మంటలు, రంగుల ముగ్గులు,విద్యార్థులతో చేయించి పండగ వాతావరణం కల్పించారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తిప్పయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు ఇమ్రాన్ బాషా, లెక్చరర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ గా పింగిలి జ్యోతి ఎన్నిక



చిట్యాల, / జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): మహిళా కాంగ్రెస్ నేషనల్ ప్రెసిడెంట్ ఆల్కలాంబ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ సెక్రటరీ గా పింగిలి జ్యోతిసతీష్ రెడ్డి ని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ సునిత రావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నవాబుపేట గ్రామం నుండి ఎన్నిక కావటం గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం రోజు గాంధీ భవన్ లో రాష్ట్ర అధ్యక్షులు సునిత రావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.

# నర్వ జడ్పీహెచ్ఎస్ స్కూల్లో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తి బస్సు యాత్ర

## యువ పారిశ్రామికవేత్త మధులాస్ బాబు నేతృత్వంలో బస్సు యాత్ర

నర్వ మండల్ /జనవరి 10 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్) నర్వ మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్లో ఏర్పాటుచేసిన యువ పారిశ్రామికవేత్త మధులాష్ బాబు నేతృత్వంలో ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తి బస్సు యాత్ర నర్వ జడ్పీహెచ్ఎస్ స్కూల్ కు. చేరుకుంది.మిస్సైల్ మ్యాన్ గా పేరుగాంచిన మహానీయుడు, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో సైన్స్ పట్ల విద్యార్థులకు ఆసక్తి కల్పించాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. స్ఫూర్తి యాత్ర వివిధ ప్రదేశాలు తిరుగుతూనర్వ పాఠశాల కు చేరుకుందన్నారు. ఈ యాత్ర కొనసాగించడం జరుగుతుంది అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించిఈ కార్యక్రమం ద్వారా, ఆధునిక సాంకేతికతను నేరుగా పాఠశాలల విద్యార్థుల వద్దకు తీసుకువెళ్లి, వారికి ఒక పరికరాన్ని ఏవిధంగా తయారు చేయాలని విద్యార్థుల్లో ఉన్నటువంటి టాలెంటును వెలుగు తీయడమే ఈ యొక్క ప్రోగ్రాం నుఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు .భారత విద్యార్థులలో వైజ్ఞానిక ఆసక్తి ఆవిష్కరణలను ప్రేరేపించి, ఆధునిక సాంకేతికపరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చి, ప్రాక్టికల్ లెర్నింగ్ సంస్కృతిని పెంపొందించడం దీని యొక్క విశిష్టత అని అన్నారు.దా ఫ్లో ల్యాబ్ ఫూటూరి స్టిక్ ల్యాబ్ ఆన్ ద్వారా విద్యార్థులకు లోట్ ఏ ఆర్ వి ఆర్ రోబోటిక్స్, 3డి ప్రింటింగ్, ఆల్ మరియు ఎమ్మెల్ వంటి సాంకేతిక పరిజ్ఞానాల్లో ప్రత్యక్ష అనుభవాన్ని అందించడంపై దృష్టి సాధించాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులందరిలో సృజనాత్మకత, ఆసక్తి మరియు ఆవిష్కరణలను ప్రేరేపించడానికి కలాం స్ఫూర్తి యాత్ర కృషి చేయటం అభినందనీయం అన్నారు. మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని మారుమూల గ్రామ విద్యార్థులు అందరికీ సైన్స్ పట్ల ఆసక్తి కలిగించాలని,భవిష్యత్తు గొప్ప శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందాలని సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తున్నారు. అని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు స్ఫూర్తి పొంది అత్యున్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు.పదోతరగతి విద్యార్థులు అందరూ 100 శాతం పాస్ అయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి నర్వ మండల్ అధ్యక్షుడు బిసం చెన్నయ్య.సాగర్ తహసీల్దార్ మల్లారెడ్డి ,నర్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఈ.ఓ .ఎన్. రామకృష్ణ. మధులాష్ బాబు. కలాం స్ఫూర్తి యాత్ర వ్యవస్థాపకుడు సీఈవో .శ్రీజ సోగల అర్చన. నాగపురి,ఎన్ అజయ్ రెడ్డి.దిలీప్ కుమార్. మండల, గ్రామ నాయకులు గ్రామ పెద్దలు, విద్యార్థులు తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# చోద్యంలో బోరు నిర్మాణ పనులు ప్రారంభం



గొలుగొండ, / జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): గొలుగొండ మండలం చోద్యం గ్రామంలో శ్రీ కనకదుర్గమ్మ ఆలయం దగ్గర మండల పరిషత్ నిధులతో మండల వైస్ ఎంపిపి సుర్ల ఆదినారాయణ అధ్వర్యంలో బోరు బావి వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ బందల రాజు, చోద్యం వైసీపీ అధ్యక్షులు పోతల సత్తిబాబు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గుండుపాలలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమం




గొలుగొండ, / జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): గొలుగొండ మండలం గుండుపాల గ్రామ పంచాయతీ గుండుపాల జి.కొత్తూరు జంక్షన్ నందు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంను శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మెయిన్ రోడ్డు నందు ఉన్న చెత్త కుప్పలను స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ అధికారుల సమక్షంలో శుభ్రం చేస్తూ స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాగు రాజు, మాజీ ఎంపిటీసీ రవివర్మ, టీడీపీ నాయకులు జి.చిన్నబ్బాయి, వార్డు సభ్యులు రొంగల చంటి, వార్డు సభ్యులు మేడిశెట్టి శివ, ఎంపిడిఓ కార్యాలయ ఏవో సత్యనారాయణ, ఈఓపి ఆర్డీ శ్రీనివాస్, గుండుపాల పంచాయతీ కార్యదర్శి కిరణ్మయి, వెలుగు ఏపీఎం కరుణానిధి తదితరులు పాల్గన్నారు.

# స్వామి వివేకానందుడి సూక్తులు విద్యార్థిని విద్యార్థులకు ఎంతో మేలు



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట / జనవరి 10,(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): యాదగిరిగుట్ట మండల కేంద్రంలో ఈరోజు నిర్వహించిన అఖిల భారత విద్యార్థి పరిషత్ ఏబీవీపీ యాదగిరిగుట్ట శాఖ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి పురస్కరించుకొని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సెమినారు నిర్వహించినార ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఏబీవీపీ కార్యవర్గ సభ్యుడు బండ కింది అరవింద్ గౌడ్ హాజరై వివేకానందుని జయంతిని పురస్కరించుకుని విద్యార్థిని విద్యార్థులకు సమాజం కోసం వివేకానందుడు యువత చెడుదారి పట్టకుండా మన యొక్క సంస్కృతిని యువతకు చాటి చెప్పినాడు దేశ సంస్కృతి కాపాడాల్సిన బాధ్యత యువత ఎంతో ముందు ఉండాలి అలాంటప్పుడే ఎంతోమంది విద్యార్థులకు వివేకానందుని సూక్తులు యువకులకు చాలా మెయిల్ చేసినవి అని కొనియాడారు ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి వివేకానందుడు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర జెంట్ సెక్రెటరీ సుర్వి అనిల్ పాల్గొని మాట్లాడారు ఈ కార్యక్రమాని యువత పలుకును విజయవంతం చేసినాను ఏబీవీపీ యాదాద్రి జిల్లా కన్వీనర్వి మణికంఠ మాట్లాడుతూ వివేకానందుడు యువతకు ఎంతో మేలు చేశాడని కొనియాడారు ఈ కార్యక్రమంలో కార్తీక్ దీపిక చారి పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో కలెక్టర్ హనుమంతరావు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట / జనవరి10 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):యాదగిరిగుట్టలో నారసింహుడి వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టలో ఉత్తర ద్వారం గుండా లక్ష్మీసమేత నారసింహుడు భక్తులకు దర్శనమిచ్చారు.ఉత్తర రాజగోపురం నుండి బయటకు వచ్చి వైకుంఠ ద్వార దర్శనం ఇచ్చారు వైకుంఠనాథుడు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య కుటుంబ సమేతంగా పాల్గొని నారసింహుడి వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నరు.

## శ్రీ జ్ఞాన సంగమ పాఠశాలలో ఘనంగా రైతు దినోత్సవం




మక్తల్ నియోజకవర్గం ప్రతినిధి / జనవరి10 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):మండలంలోని శ్రీ జ్ఞాన సంగమ పాఠశాలలో శనివారం అంగరంగ వైభవంగా రైతు దినోత్సవని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ నిజాముద్దీన్, మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ కృష్ణా ఎస్సై నవీద్ తో పాటు పాఠశాల కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్ అలాగే పాఠశాల హెచ్ఎం సన మేడం వివిధ పార్టీ నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు వ్యవసాయం పట్ల పలు అంశాలను వివరించారు, అనంతరం విద్యార్థులు నృత్యాల ద్వారా రైతులు పడుతున్న కష్టని కళ్లుకు కట్టినట్లుగా వివిధ ప్రదర్శనలు ,ఉపన్యాసాల ద్వారా వివరించారు అనంతరం పాఠశాల కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్ కొంత మంది ఆదర్శ రైతులు సన్మానించారు ఇట్టి కార్యక్రమాల్లో ఎంపీవో విజయ లక్ష్మి, అశోక్, గురు ప్రసాద్,క్షీర లింగప్ప,తిపయ్య, భీమ్ మల్లారెడ్డి,అమర్ నాథ్ తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పుట్టినరోజున టిడిపి పార్టీ శాశ్వత సభ్యత్వం నమోదు చేయించుకున్న ఏపీ ట్రైకర్ చైర్మన్..

### బొరగం శ్రీనివాసులు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు..





పోలవరం, / జనవరి10 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ , పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు పుట్టినరోజున తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం కోసం లక్ష రూపాయలు కట్టి శుక్రవారం పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు.. ఆయన పుట్టినరోజు సందర్భంగా మాజీ మండల అధ్యక్షులు పాపోలు గణపతి రత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ మంగినకొండ, తెలుగు యువత అధ్యక్షులు పెద్ద హాపు సత్యనారాయణ, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పిల్లి నాగరాజు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బొరగం శ్రీనివాసులు ను ఆయన నివాసంలో కలుసుకొని పూల బొకేలు అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా బోరగం శ్రీనివాసులు పోలవరం వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు అందజేశారు..ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## బొరగం,కరాటం లకు బర్త్డే విషెస్ తెలిపిన జనసేన నాయకులు..

### మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని, ఉపాధ్యక్షులు తెలగంశెట్టి రాంప్రసాద్





పోలవరం, / జనవరి10 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పుట్టినరోజు సందర్భంగా పోలవరంలోని ఆయన నివాసంలో, సీనియర్ నాయకులు కరాటం రాంబాబు పుట్టినరోజు సందర్భంగా బుట్టాయిగూడెం ఆయన నివాసంలో శుక్రవారం జనసేన పార్టీ పోలవరం మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని, ఉపాధ్యక్షులు తెలగంశెట్టి రాంప్రసాద్ , జనసేన నాయకులు కలుసుకుని వారికి పూల బొకేలు అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట కురసం రమేష్, ఉడతా గణేష్, బ్రి పోసారావు, మామిడిపల్లి వరప్రసాద్, రాజా, అంజి , పలువురు జనసేన నాయకులు ఉన్నారు..

# ఆలేరు అభివృద్ధి నా లక్ష్యం



అవినీతి ఎక్కడ జరగలేదు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు / జనవరి10 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):అభివృద్ధి చేస్తాను కానీ అవినీతికి పాల్పడను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మండల ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం లో నమూనా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేశారు.అనంతరం రాళ్ళజనగం,ధాతర్ పల్లి మైలర్ గూడెం గ్రామంలో సిసిరోడ్ల నిర్మాణం కోసం శంకుస్థాపనచేశారు.అనంతరం చిన్న కందుకూరు గ్రామంలో చెరువు కు ప్రత్యేక పూజలు నిర్వహించి పిఎసిఎస్ వ్యాపార సముదాయన్నీ ప్రారంభించి,సిసిరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఆ తర్వాత వంగపల్లి గ్రామంలో వ్యాపార సముదాయ భవనాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత యాదగిరిగుట్ట పట్టణంలో మదర్సా ఉర్దూ పాఠశాలను ప్రారంభించారు. మండలంలోని మాసాయిపేట గ్రామంలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేసి నూతనంగా నిర్మించబోయే పీర్లగొట్టానికి ప్రత్యేక ప్రార్థనలు చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం లో పదేళ్లుగా జరగాలని అభివృద్ధిని ఈ ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.ప్రతి తండాకు ప్రతి గూడానికి ప్రతి గ్రామంలో రోడ్ల సౌకర్యం ఉండాలని సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 10 కోట్ల రూపాయల నిధులు ఇవ్వగా ప్రతి గ్రామంలో సిసి రోడ్లు,బీటీ రోడ్లు ప్రారంభించుకుంటున్నామని అన్నారు. ఈ ప్రజా పాలన ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతులకు పెద్దపీట వేసిన ఘనత ఈ ప్రభుత్వం కి దక్కుతుందని ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా రైతులకు రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పదేళ్లలో ఎన్నో రోజులుగా వేచి చూస్తున్నా వారికి రేషన్ కార్డులు కూడా ఇవ్వబోతున్నామన్నారు. అదేవిధంగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు కూడా ఇవ్వబోతున్నామన్నారు.మన నియోజకవర్గ చుట్టూ నీళ్లు ఉన్నా మన నియోజకవర్గానికి గత ప్రభుత్వం గత పాలకులు నీళ్లు తీసుకుని రాలేదని కానీ ఈ ప్రజా పాలన ప్రభుత్వం లో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో గ్రామ గ్రామాన చెరువులకు వాగులకు నీళ్లు అందించామని తెలిపారు.. రైతులకు ప్రతి గ్రామానికి నీళ్లు అందించాలనే సంకల్పంతో సొంత నిధులతో పోటీలు నిర్మాణం చేసి గొలుసుకట్టు చెరువుల ద్వారా నీళ్లను అందించామన్నారు. గతంలో ఒక్క చెరువు నింపని వారు ఇప్పుడు పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారని అన్నారు.ఇదే సందర్భంలో యాదగిరిగుట్ట మండలానికి చెందిన మీడియా మిత్రులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పై వచ్చిన ఆరోపణలు పై వివరణ కోరారు దీంతో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మీడియా మిత్రులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చారు..గొంగిడి సునీతకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సవాల్ విసిరారు.ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా అన్నారు.నిరూపించకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటావా.అని అడిగారు.గొంగిడి సునీత మతి స్థిమితం కోల్పోయి ఆరోపణలు చేస్తున్నారన్నారు..బీర్ల అయిలయ్య బదులు నీళ్ల అయిలయ్య అని ఆలేరు ప్రజలు పేరు మార్చినరన్నారు.కొలనుపాక ల్యాండ్ ఇష్యూతో తనకు సంబంధం లేదన్నారు.బీర్ల అయిలయ్య బినామీలు ఎవరో నిరూపించల్లన్నారు.150 డాక్యుమెంట్లలో తన అనుచరుల పేర్లు ఒక్కటి ఉన్నా రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నరు.కేటీఆర్ తప్పు చేసిండు కాబట్టే ప్రశ్నించామన్నారు.బీసీ ఎమ్మెల్యేను కాబట్టే ఆరోపణలు చేస్తున్నారని,ప్రజాధరణ చూసి గొంగిడి సునీత ఓర్వడం లేదన్నారు.దమ్ముంటే పది రోజుల్లో నిరూపించలన్నారు.వెంటనే సవాల్ స్వీకరించి బహిరంగ చర్చకు రావాలని,అభివృద్దే తప్ప అవినీతికి పాల్పడనన్నారు.ఎర్రగడ్డకు వెళ్లి చూపించుకో.. ఆస్పత్రికి రెఫర్ చేస్తా అని హెద్దేవా చేశారు.

# : కళలతో సమాజంలో చైతన్యం




చిన్నంబావి / జనవరి10 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):కవులు, కళాకారులు తమ కలాలకు పదును పెట్టాలి, గళాలు విప్పాలిసామాజిక చైతన్య సదస్సులో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకళలు సమాజ అభివృద్ధి, ప్రజల్లో చైతన్యానికి ఎంతగానో దోహదం చేస్తాయని, కవులు, కళాకారులు తమ కలాలకు పదును పెట్టాలని, గళాలు విప్పాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. శుక్రవారం రవీంద్రభారతీలో నిర్వహించిన విధ్వంస జీవన విధానం – సాంస్కృతిక చైతన్య సదస్సుకు మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కవులు, కళాకారులు, సాహితీవేత్తలు, మేధావులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమానిని ప్రారంభించారుఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.సంస్కృతి అంటే కేవలం ఆటపాటలు, నాట్యం, సంగీతం, సాహిత్యం, కవిత్వం, భాషకే పరిమితం కాదని, సంస్కృతి అంటే మన అస్తిత్వం. ప్రజల జీవన విధానం అని అన్నారు. సకల జలజీవచరాల్లో మానవ జన్మే ఉత్కృష్టమైందని, జీవితాన్ని సార్ధకత చేసుకోవాలని అని చెప్పారు. అయితే ప్రజల జీవన విధానం ధ్వంసమైందని, ప్రజల జీవన విధానం గతి తప్పడం వల్ల నేటి సమాజంలో అనేక రుగ్మతలు, పెడధోరణులు, నిత్యం ఎన్నో ఆకృత్యాలు, సంఘటనలు చోటుకుంటున్నాయని చెప్పారు. ఆహారపు అలవాట్లు మారి అనారోగ్యం బారిన పడుతున్నారని, గుడ్డెద్దు చేలో పడ్డట్లు.విద్యా, వైద్యం, అడంబరాలకు పోయి స్థాయికి మించి ఖర్చులు చేస్తూ.అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర చేతిలో వైకుంఠం మాదిరి సెల్ ఫోన్ చేతిలో బందీ అయ్యారని, సోషల్ మీడియాలో మునిగితేలుతూ విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారని తెలిపారు. యువత ఆల్ లైన్ గేమ్స్ కు, మత్తుపదార్థాలకు, మాదక ద్రవ్యాలకు బానిసలై తమ ఉజ్జ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, కొంతమంది బలవన్మరణాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజంలో ఒక సామాజిక చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని ఇలాంటి తరుణంలో సమాజంలో చైతన్యం తెచ్చి, ప్రజల ఆలోచన, జీవన విధానంలో మార్పు తీసుకురావడంతో పాటు విలువలు మనం నిర్మించబోయే సంస్కృతికి ప్రాతిపాదిక కావాలని చెప్పారు. కుల, మాతాలకు అతీతంగా ఎదుటివాళ్లను గౌరవించడం నేర్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దురాలవాట్లను వదులుకోవాలని, ప్రకృతిని ప్రేమించడం నేర్చుకోవాలని, సమిష్టి జీవితాన్ని విస్తృతపరుచుకోవడం వంటి వాటితో చాలా మార్పులు తెచ్చుకోవచ్చని వ్యాఖ్యానించారు. సాంస్కృతిక విధాన రూపకల్పనకు సమాజంలోని విలువల గురించి కూడా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఒకడుగు ముందుకేసి సమాజహితం కోసం కవులు, కళాకారులను భాగస్వాములను చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కవులు, కళాకారులు తమ వంతు బాధ్యతగా సమాజ నిర్మాణానికి కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు.తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ అలేఖ్య పుంజాలా



సాంస్కృతిక పునరుజ్జీవనంపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. ప్రజలను ఏకతాటిపైకి తేవడంతో పాటు సమాజంలో చైతన్యాన్ని తీసుకురావడంలో కళారూపాలు కీలక పాత్ర పోషిస్తాయని, సమాజాన్ని తట్టిలేపే శక్తి కవులు, కళాకారులు, సాహితీవేత్తలకే ఉందని, మీ రచనలు, పాటలు, ప్రదర్శనలు ప్రజలను ఆలోచింపజేస్తాయని వెల్లడించారు. ప్రభుత్వానికి, సమాజానికి దేశానిర్దేశం చేయాలని, దిశానిర్దేశకులని, మీ వల్ల మంచి ఆలోచన, మంచి జీవనశైలి, ఆరోగ్యకరమైన అలవాట్లతో కూడిన నవ సమాజం నిర్మాణం అవుతుందని ఉద్ఘాటించారు. ప్రభుత్వ సహాయసాకారాలు ఎప్పుడు ఉంటాయని భరోసానిచ్చారు. నిరుద్యోగ కళాకారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, ఆందోళన చెందవద్దని సూచించారు.ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ.. సాంస్కృతిక పునరుజ్జీవనం, ప్రజల జీవన విధానంలో మార్పులు తేవడానికి కవులు, కళాకారులు ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగం నీడన జీవిస్తున్నాం కాబట్టి ఆ రాజ్యాంగ ప్రభుత్వం శ్రీకారం చుట్టడం అభినందనీయమని, దీనికి కవులు, కళాకారులు చోధక శక్తిగా ఉండి ముందుకు నడిపించాలని కోరారు.ఆంధ్రజ్యోతి మాజీ ఎడిటర్, సీనియర్ జర్నలిస్ట్ కే. శ్రీనివాస్ మాట్లాడుతూ.రైతులు బలహీనమైపోయి ఆత్మహత్యలు, ఆన్ లైన్ గేమ్స్, బెట్టింగ్ కు యువత బానిసలై డబ్బులు పోగొట్టుకుంటున్నారని , కుల, మత విద్వేషం, అసహానం పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. రైతులు.నిరాశ నిస్పృహలకు గురికావద్దని, ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని ప్రభుత్వం భరోసానివ్వాలని, వారిలో ఆత్మ స్థైర్యాన్ని కల్పించాల్సిన అవసరం కళాకారుల పైన ఉందని చెప్పారు. మొబైల్ ఆధారితంగా జరుగుతున్న వ్యసనాల నుంచి ప్రజలను కాపాడడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పరమత ద్వేషం, అసహానానికి వ్యతిరేకంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని కవులు, కళాకారులు, సాహితీవేత్తలను కోరారు.తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ డా. జి. వెన్నెల మాట్లాడుతూ..అభివృద్ధి, సంక్షేమంతో పాటు మాట్లాడుతూ..ప్రజలను జాగృతం చేసే పెద్ద బాధ్యత.. కవులు, కళాకారులపై ఉందన్నారు. దీనికి సంగీత నాటక అకాడమీ తోడ్పాటునందిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి జయరాజు, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, ప్రముఖ కవి, పాటల రచయిత సుద్దాల అశోక్ తేజ, తెలంగాణ భాషా, సాంస్కృతిక సంచాలకులు డా.మామిడి హరికృష్ణ, తెలంగాణ సాహిత్య అకాడమీ సెక్రటరీ డా. బాలచారి, పద్మశ్రీ ఎక్క యాదగిరి, పద్మశ్రీ మహమ్మద్ అలీ బేగ్, పద్మశ్రీ పద్మజా రెడ్డి, పద్మశ్రీ వేలు ఆనందస్వామి, పద్మశ్రీ ఉమామహేశ్వరి, పద్మశ్రీ మొగిలయ్య, పద్మశ్రీ గడ్డం సమ్మయ్య, పద్మశ్రీ కేతావత్ సోంలాల్, డాక్టర్ కళా కృష్ణ, రాఘవ రాజ్ భట్, సురభి వేణుగోపాలరావు, భాగవతుల సేతురాం, ఎంవీ రమణారెడ్డి, మాస్టర్ జి, చక్రాల రఘు, యాకూబ్, పొట్లపల్లి, దరువు అంజన్న, మిట్టపల్లి సురేందర్,

అంతడుపుల నాగరాజు, నేర్నాల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

EDITOR, Printed, Published and Owned by KOTLAPALLI FOUZIYA,, Printed at M/s FOUZIYAPUBLICATION, #3/135, Kummaradoddi, Penukonda 515110,ANANTAPUR.Dist. AP. Published at #3/135, 3/135, Kummaradoddi, Penukonda-515110. Ananthapuram Dist.. EDITOR: KOTLAPALLI FOUZIYAEmail: rtiex press@gmail.com.. Cell7668886666. RNI Regd No APTEL/2019/15838

# నోబుల్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్ మరియు డైరీ ని ఆవిష్కరించిన వర్మ



కాకినాడ జిల్లా పిఠాపురం / జనవరి10 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సంఘ సభ్యులు అందరూ పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వర్మ ని మర్యాద పూర్వకంగా కలిసి, వర్మ ని సాలువతో సత్కరించారు, ఎన్ టి ఏ కి సంభందించి డైరీ మరియు క్యాలెండర్ వర్మ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఎన్ టి ఏ సభ్యులు అందరూ వారికీ సంభందించిన కొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టిలో పెట్టాలని వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ ప్రభుత్వం ఈ రోజు అధికారంలోకి రావడానికి నోబుల్ టీచర్స్ యొక్క పాత్ర ఘననీయంగా ఉంది. ఉపాధ్యాయులు రాష్ట్ర, దేశ



అభివృద్ధికి ఎంతో తోడ్పడతారు, విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఫౌండేషనని, మంచి విషయాలు చెప్పడంలో రాష్ట్రం కోసం, ఉన్నత స్థాయిలకు ఎదుగుదలకు పునాదులు వీరేనని, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అందరికీ మేలు కలిగే విధంగా విద్యా వ్యవస్థలో పలు విధానాలు ప్రవేశ పెడుతూ , ప్రదానంగా విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉండే తీర్చిదిద్దే విధంగా విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ పని చేస్తున్నారని అదే విధంగా వారికీ కూడా ఏ విధమైన సమస్యలు ఉన్న నోబుల్ టీచర్స్ అసోసియేషన్, సంఘ సభ్యులందరికీ కూటమి ప్రభుత్వం చేయడానికి సిద్దంగా కలదని, అదే విధంగా ప్రభుత్వం దృష్టిలో పెట్టడానికి మేము కూడా వారికీ మద్దతుగా ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కొప్పర్తి సుబ్రహ్మణ్యస్వర రావు, కేవీ రమణ మూర్తి, డి.దమ్మయ్య, వి.సూరిబాబు, ఎం.కొండల రావు మరియు స్వర్ణలత, పేర్రాజు, కే వి వి ఎస్ మోహన్ రావు, నాగరాజు, సూర్య వెంకట్ ప్రసాద్, పాల్ చరిస్తాపేర్, చక్రరావు, అనిల్ అరివింద్ కుమార్ మరియు పిఠాపురం ఎం ఆర్ సి స్టాఫ్ పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా కిటకిటలాడిన దేవాలయాలు

## దంపేట్ల లో దర్శనమిస్తున్న చెన్నకేశవ స్వామి





బత్తలపల్లి / జనవరి10 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):బత్తలపల్లి మండల వ్యాప్తంగా ముక్కోటి ఏకాదశి సందర్భంగా కిటకిటలడుతున్న దేవాలయాలు . బత్తలపల్లి లో ఉన్నటువంటి వెంకటేశ్వర స్వామి గుడి, సమాజంలో ఉన్న వెంకటేష్ స్వామి గుడి,దంపెట్ల గ్రామ సమీపంలో ఉన్న మధురాపురిచెన్నకేశవ స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు నిర్వహించారు. ఈ ఆలయం శ్రీకృష్ణదేవరాయ కాలంలో నిర్మించినట్లు ఆనవాళ్లు కూడా కలవు అతి పురాతనమైన ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా చెన్నకేశవస్వామిని దర్శనం చేసుకోవడం చాలా విశిష్టంగా భక్తులు భావిస్తారని ఆలయ అర్చకులు శ్రీనివాస రాఘవన్ తెలిపారు.

## నార్పలలో కన్నుల పండుగ వైకుంఠ ముక్కోటి ఏకాదశి



నార్పల / జనవరి10 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):నార్పల మండలం కేంద్రంలో వెలసిన శ్రీ చక్ర శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలోమరియు గవ్వల వీధిలో వెలసిన లక్ష్మీ భూదేవి సమేత చెన్నకేశ్వర స్వామి సన్నిధి యందు వైకుంఠ ముక్కోటి ఏకాదశి పండుగను కన్నుల పండుగ గా నిర్వహించారు.ముక్కోటి ఏకాదశి శుభ సందర్భంగా ఈ రెండు ఆలయాలలో ఉత్తర ద్వారా దర్శనం ద్వారా భక్తాదులందరూ స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీ చక్ర శ్రీనివాసుని సన్నిధి యందు పూజా కార్యక్రమాలన్నీయు పండితులు మాడుగుల రఘునాథ శర్మ ఆధ్వర్యంలో జరిగినవి.శ్రీ చక్ర శ్రీనివాసుడు పూల అలంకరణలో సాక్షాత్తు ఆ తిరుమలేశుడినే మైమరిపించే విధంగా ఉందని స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తాదుల అనుకుంటూ ఉండడం విశేషం. ముక్కోటి ఏకాదశి శుభ సందర్భంగా స్వామివారికి వేకువ జాము నుంచి పంచామృత అభిషేకం,గంధపునీళ్ల స్నానాభిషేకం, కళ్యాణం, గ్రామోత్సవము తదితర పూజా కార్యక్రమాలు జరుగాక,పూజా కార్యక్రమాలను పండితులు మాడుగల రఘునాథ్ శర్మ, మాడుగుల గంగాధర్ శర్మ, మంజునాథ్ లు చేయగా, శ్రీదేవి, భూదేవి మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవమును పండితులు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగినది. స్వామివారి కల్యాణోత్సవం ను నార్పల సంజీవరెడ్డి దంపతులు వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు.



స్వామివారికి పూలాలంకరణ కోసం పూలు ఎరుకుల పెద్దన్న వితరణ చేయగా,ఆలయానికి విచ్చేసిన భక్తజన సందోహమునకు గూడపు రెడ్డి వెంకట శివారెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమము నిర్వహించారు.శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో కూడా వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదములతోపాటు అన్నదాన కార్యక్రమమును గ్రామ పెద్దల సహకారంతో నిర్వహించారు. వేకువ జాము నుంచి భక్తులు చుట్టుపక్కల గ్రామాల నుంచి స్వామివారి దర్శనానికి విశేషంగా తరలివచ్చి స్వామి వారి తీర్థప్రసాదములను స్వీకరించడం జరిగింది.ఆలయ ప్రాంగణమంతా గోవింద నామస్మరణతో మారు మ్రోగిపోయింది.వెంకటేశ్వర స్వామి వారి సేవలలో చింతా రామకృష్ణ,గంటా శ్రీనాథ్,మాదాసి లక్ష్మీనారాయణ,బారిక కుళ్లాయప్ప,చిలబండ్ల రాంబాబు, కానల గోవిందు,పాముల లక్ష్మీదేవి, రఘువీరా,తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆలస్యమౌతున్న బర్త్ సర్టిఫికెట్లు

## -నెలలు గడిచిన కార్యలయంలోనే ఫైల్లు కదలని వైనం.



TGTS Ltd. RECEIPT AB 3711223

Revenue - Birth Receipt

| | | | |
|---|---|---|---|
| Date of Payment: | 26/09/2024 | Payment Mode: | QR Code |
| Transaction ID: | TTLRBD022402103749 | Authorized Agent: | TS-RFKB036 |
| Applicant Name: | JADI KARTHIK | Application No: | LRBD022402103749 |
| Service Type: | Birth Certificate | Amount Paid ( Rs.): | 55 |
| Document District: | KUMURAM BHEEM (ASIFABAD) | Certificate Delivery Date: | 25/11/2024 |
| Delivery Type: | Manual | | |

Help Line Number: 9121107204, 9121107206

Signature



SEARCH TRANSACTION

Transaction Id:

Get Details

Transaction Details

| | | | |
|---|---|---|---|
| Transaction Id: | TTLRBD022402103749 | Application No: | LRBD022402103749 |
| Name: | JADI KARTHIK | Service Name: | LATE REGISTRATION OF BIRTH |
| Transaction Date : | 26/09/2024 | Amount: | 55 |
| Status: | Open | Remarks: | Recommanded for D.O.B.06.05.2022 |
| Approved / Rejected Date: | NA | Print Date: | NA |
| Printed By: | NA | Franchisee Id/ VLE Id: | TS-RFKB036-1 |
| District : | KUMURAM BHEEM (ASIFABAD) | Mandal : | Sirpur-T |

Print

కొమురంభీం (ఆసిఫాబాద్) జిల్లా: / జనవరి10 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలంలోని డోర్పల్లి గ్రామానికి చెందిన జాడి కార్తీక్ తన కూతురు కోసం లేట్ బర్త్ సర్టిఫికెట్ కోసం అన్ని పేపర్లను లాయర్ నోటరీ కూడ తయారు చేసి మీసేవలో ఆన్లైన్ చేసి సిర్పూర్ (టి) తహసిల్దార్ ఆఫీస్ లో ఇచ్చినారు. తాసిల్దార్ ఆఫీస్ అధికారులు పరిశీలించి, అన్ని డాక్యుమెంట్లు పూర్తిగా ఉండటంతో పరిశీలించిన అనంతరం, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలొ పంపినారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులు మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారు. జాడి కార్తీక్ కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి అక్కడున్నా అధికారులను వివరాలు కోరితే, ఆ సర్టిఫికెట్ లేదని, జాడి కార్తీక్ ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఆయన గోడును ఏ అధికారులు కూడ పట్టించుకోవడంలేదని బాధపడుతున్నారు. మూడు నెలలు గడిచిన కూడ లేట్ బర్త్ సర్టిఫికెట్ కు అన్ని డాక్యుమెంట్లు కరెక్ట్ ఉన్నా కూడా సబ్ కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు ఆఫీస్ లోనే ఫైళ్లను ఆపుతున్నారని, ఇప్పటికైనా నిర్లక్ష్యం వహించిన అధికారులు స్పందించి అన్ని సర్టిఫికెట్లను పరిశీలించి, ఆలస్యం చేయకుండా ఆన్లైన్ చేయాలని జాడి కార్తీక్ వేడుకుంటున్నారు. లేనిపక్షంలో ఇట్టి విషయాన్ని, పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తాని ఆయన అన్నారు.

## ఉత్తర ద్వారం గుండా జనార్ధన స్వామి దర్శనం...



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి / జనవరి10 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి విష్ణుమూర్తి అవతారంలో ఉన్న జనార్ధన స్వామిని ఉత్తర ద్వారం గుండా మక్తల్ మరియు పరిసర గ్రామాల



ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామిని దర్శించుకున్నారు, ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉత్తర ద్వారం గుండా జనార్ధన స్వామి దర్శనాన్ని గత పది సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నగరేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ద్వారం ద్వారా జనార్ధన స్వామి దర్శనం.. మక్తల్ పట్టణంలో వెలిసిన అతి పురాతనమైన నరేశ్వర స్వామి దేవాలయంలో మొదటిసారి వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని విష్ణుమూర్తి అవతారంలో ఉన్న జనార్ధన స్వామి ఉత్తర



ద్వారం గుండా భక్తులకు దర్శనం ఇచ్చారు, కాకతీయుల కాలం నుండి నిర్మించిన ఈ దేవాలయానికి ఉదయం నుండి భక్తులు తండోపతండాలుగా వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు, కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా స్వామివారి ఉత్సవమూర్తి గత కాకతీయుల కాలం నుండి ఇక్కడ కొలువై ఉన్నారని తమ కోరికలను నెరవేరుస్తాడని ప్రజలకు ప్రగాఢ నమ్మకం, ఈ ఉత్తర ద్వార దర్శనానికి మక్తల్ మరియు పట్టణ పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అలాగే పట్టణంలో గల వెంకటేశ్వర స్వామి, కుంభేశ్వర దేవాలయం, ఈశ్వర ఆలయం,ఆంజనేయ స్వామి దేవాలయం, మల్లికార్జున స్వామి దేవాలయాలను భక్తులు దర్శించుకున్నారు.

## కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన

### మాజీ శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర.

తుగ్గలి / జనవరి10 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న తుగ్గలి గ్రామానికి చెందిన బోయ రాముడు ను అలాగే హొటల్ శ్రీనివాసులు భార్య సరస్వతిని మాజీ రాష్ట్ర శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర పరామర్శించారు. డాక్టర్ కు మెరుగైన వైద్యం అందించాలని కోరారు, వారు త్వరగా కోలుకోవాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు.

# 5,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన ఇంజ నరేష్



రాజపేట / జనవరి10 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):పేంట రామస్వామి అనారోగ్యంతో మరణించారు వారి కుటుంబ సభ్యులకు ఇంజ నర్సయ్య ఫౌండేషన్ చైర్మన్ ఇంజ నరేష్ కుటుంబ సభ్యులకు 5,000 రుపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుమారులైన పెంట భాస్కర్ కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పెంట రాజు కి అందజేశారు కార్యక్రమంలో కళ్లెం పాండు పేంట ఆంజనేయులు గాంధాల సిద్ధులు పెంట దామోదర్ పెంట ప్రవీణ్ పేంట సిద్దులు కుందన రాజయ్య పెంట సత్యనారాయణ పేంట శ్రీను చక్రాల బాబు పెంట పౌండరీకం పెంట ప్రవీణ్ పెంట ఉపేందర్ కళ్లెం సత్యనారాయణ చేర్యాల నాగయ్య, చేర్యాల నరేష్ ఇంజ దాస్ చేర్యాల నాగరాజు కాకల్ల సుధాకర్ రఘు కాంగ్రెస్ పార్టీ కాల్వపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్ కాల్వపల్లి పద్మశాలి సంఘం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కొత్త పట్టిసీమలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం.. దోమల నివారణ కోసం డ్రైనేజీలో ఆయిల్ బాల్స్ వదిలిన సర్పంచ్





పోలవరం, / జనవరి10 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):పోలవరం మండలంకొత్తపట్టిసం గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ మైగాపుల విజయదుర్గ ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దొమల నివాణ కొరకు గ్రామంలో ఉన్న డ్రైనేజీలలో నీరు నిల్వ ఉన్న గుంతలలో అయిల్ బాల్స్ ను వేసి టెమిపాస్ మందు పిచకారి చేశారు.. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు వ్యాధులు బారిన పడకుండా ఉండాలంటే ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మైగాపుల విజయదుర్గ ,ఎస్ హెచ్ ఓ బొంగునాగేశ్వరరావుగారు, శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి చవలం విజయలక్ష్మి , సీనియర్ నాయకులు దుర్గాప్రసాద్, హెల్త్ సిబ్బంది , పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సి సి ఐ ఎమ్ సమస్త ద్వారా హ్యాండ్ బోర్ పంపిణి.

ఏ ఎస్ ఆర్ జిల్లా చింతపల్లి / జనవరి10 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): త్రాగునీరు మస్య అధికంగా







ఉన్న గిరిజన గ్రామాలను ఎంచుకొని సుమారు ఆరేడు నెలలుగా సీసీ ఐ ఏ మ్ అనే క్రిస్టియన్ సంస్థ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించేందుకు ఆ సంస్థ ప్రతినిధులు ఉచితంగా అంతర్ల గ్రామం ఎల్లో హిం ఎర్రోయి చర్చ్ . ఊబ పొలం ఏసుక్రీస్తు ప్రార్ధనా మందిరం డేరాలు మందిరంలో హ్యాండ్ బోర్ పంపులను ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు ఏజెన్సీ ప్రాంతంలో సుమారు 100 బోర్లు నిర్మించి హ్యాండ్ పంపులు ఆ సంస్థ ప్రతినిధులు చెప్పారు. నీటి సమస్య ను ఎదుర్కొంటున్న గ్రామస్తుల నుంచి నయా పైసా కేవలం సేవా దృక్పథంతో ఈ బోర్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ నీటి బోర్ల వద్ద బట్టలు ఉతకడం, అంట్లు తోమడం తదితర పనులను నిషేధించాలన్నారు. కేవలం మాత్రమే వీటిని వినియోగించాలని ఆయా గ్రామాల ప్రజలకు సూచించారు. బోరు చుట్టుప్రక్కల నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాలకు కాలువ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదే క్రమంలో బోరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిశుభ్రత లోపిస్తే దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందని, తద్వారా వ్యాధులు ప్రబలే ప్రమాదం లేకపోలేదని గుర్తించాలన్నారు. బోర్లకు చిన్న చిన్న మరమ్మత్తులు ఏర్పడితే ఎప్పటికప్పుడు గ్రామస్తులు సమిష్టిగా మరమ్మత్తులు చేయించుకుని ఉపయోగించుకోవాలని సంస్థ ప్రతినిధులు గ్రామస్తులకు సూచించారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య నాగరాజ్



చిన్నంబావి / జనవరి10 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):ముక్కోటి ఏకాదశి సందర్భంగా కొల్లాపూర్ మున్సిపల్ పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ బండయ్య గుట్ట వెంకటేశ్వర స్వామి ఆలయం మరియు మాధవస్వామి ఆలయంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలలో



పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య నాగరాజు ,మరియు కౌన్సిలర్లు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారి వైకుంఠ ద్వారం ద్వారా దర్శనం చేసుకున్న కొల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య నాగరాజు మరియు కౌన్సిలర్లు.పట్టణ ప్రజలకు మహిళలకు చిన్నారులకు భక్తులకు మున్సిపల్ చైర్ పర్సన్ మరియు కౌన్సిలర్లు వైకుంఠ ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ మేకల రాముడు యాదవ్ కౌన్సిలర్లు షేక్ రహీం పాషా,నయీమ్ ,బరిగెల రాముడు యాదవ్,శ్రీ లక్ష్మీ వేణుగోపాల్ ,పిన్నంశెట్టి జ్యోతి శేఖర్,మేకల శిరీష కిరణ్ యాదవ్ చిట్టెమ్మ రవి గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

## నిజాయితీకి లభించిన గౌరవం ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులుగా రాముల నాయక్ రెండోసారి ఎన్నిక

**యర్రగొండపాలెం / జనవరి10 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): యర్రగొండపాలెం మండలంలోని**




**చెర్లోతండా గ్రామానికి చెందిన పాత్లావత్ రాముల నాయక్ చిన్న వయసులో రాజకీయంలోకి ప్రవేశించినప్పటి నుండి ఎన్నో ఒడిదుడుకులను, పెద్దలను ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీలో నమ్మకస్తుడిగా ఉంటూ, అధిష్టానం అవకాశమిచ్చినప్పుడు తన వెంట ఉన్న ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల చేత గుర్తింపు పొందిన , మంచి వ్యక్తిగా పేరుపొంది 2014- 19 మధ్యకాలంలో ఎంపీటీసీ,గా,తరువాత 2018 నుండి 2024 వరకు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్ గా,2023**



**సంవత్సరంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు, ప్రస్తుతం 2025 రెండవసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులుగా నియమితులయ్యారంటే అది రాముల నాయక్ యొక్క వ్యక్తిత్వము, మరియు గొప్పతనం అని చెప్పవచ్చు. ప్రస్తుతం ఉన్న రాజకీయాలలో నాయకులు రకరకాల రంగులు మారుస్తున్న తరుణంలో తను రాజకీయంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, కష్టసుఖాలను అనుభవించి, పార్టీ పటిష్టం కోసం తనకు ఉన్నదాంట్లోనే ఖర్చు పెడుతూ కార్యకర్తలను సమీకరిస్తూ వారికి అవసరమైనప్పుడు అండగా ఉంటూ కార్యకర్తల క్షేమమే తన క్షేమంగా భావించి తను సంపాదించింది పార్టీ అభివృద్ధి కోసం ఖర్చుపెట్టి, అనేక ఇబ్బందులను ఎదుర్కొన్న వ్యక్తికి ఈ పదవి వివరించటం నిజంగా అతని నిజాయితీకి నిదర్శనం ఈ పదవి. మరో వ్యక్తి అయితే పార్టీలో నాయకులు ఆయనకు చేసిన నష్టాన్ని భరించలేక వేరే పార్టీ మారి ఉండేవారు, కానీ రాముల నాయక్ అటువంటి రంగులు మారే పార్టీలలో చేరకుండా తన వ్యక్తిత్వాన్ని నిజాయితీని నిరూపించుకున్నందుకే ఈ పదవి దక్కిందని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. నాకు ఈ పదవి ఇప్పించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ కు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.**

## బీసీ యాక్షన్ ప్లాన్ కింద స్వయం ఉపాధి యూనిట్ ను యువత సద్వినియోగం చేసుకోండి.. ఎంపీడీవో విశ్వమోహన్.



తుగ్గలి / జనవరి10 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):2024-25 ఆర్థిక సంవత్సరానికి బీసీ యాక్షన్ ప్లాన్ కింద తుగ్గలి మండలానికి మొత్తం 50 స్వయం ఉపాధి యూనిట్లు మంజూరైనట్లు తుగ్గలి మండల అభివృద్ధి అధికారి విశ్వమోహన్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో విలేకరులతో మాట్లాడుతూ బీసీ ఏ,వారికి 21 యూనిట్లు, బిసి బి, వారికి 12 యూనిట్లు, బిసి డి,వారికి 7యూనిట్లు, బీసీ ఈ,వారికి 10 యూనిట్లు కేటాయించడం జరిగిందన్నారు.తుగ్గలి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు కు 21 యూనిట్లు, జొన్నగిరి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకుకు 14యూనిట్లు,ఆర్ఎస్ పెండేకల్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకుకు 15 యూనిట్లు బ్యాంకులవారీగా మంజూరు చేయబడిందన్నారు. బీసీ స్వయం ఉపాధి కింద 50 శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. 21-60 సంవత్సరాలు లోకున్న వారు బీసీ స్వయం ఉపాధి కింద మంజూరు కొరకు మండలంలో ఉన్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## టిడిపి మహిళా కార్యకర్తకు ఆర్థిక సాయం



కుప్పం,/ జనవరి 10 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): కుప్పం పట్టణానికి చెందిన టిడిపి మహిళా కార్యకర్తకు నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్ ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం పట్టణం కొత్తపేటకు చెందిన ప్రేమ అనే టిడిపి మహిళా కార్యకర్త ప్రమాదవశాత్తు కాళీ ఎముక స్వల్పంగా చిట్లినట్టు తెలిపారు. ఈమె నాటు వైద్యం చేయించుకుంటున్న విషయం తనకు తెలిసిందని, కావున తన వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు. టిడిపి కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్న చంద్రబాబు మాటను నిజం చేస్తూ ఆర్థిక సాయం అందజేసిన కన్నన్ కు బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు.

## కుప్పంలో పట్టపగలే బైక్ చోరీకి ప్రయత్నం



కుప్పం,/ జనవరి 10 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): కుప్పం పట్టణంలోని టీబీ రోడ్డులో గురువారం ఓ దుకాణం ముందు పార్క్ చేసిన బైక్ను ఓ వ్యక్తి చోరీ చేయడానికి యత్నించాడు. అది గమనించిన దుకాణదారుడు దొంగని పట్టుకోవడానికి ప్రయత్నం చేయగా, దొంగ చాకచక్యంగా తప్పించుకుని వెళ్లిపోయాడు. దొంగ సంచరిస్తున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. గత నెలలో ఇదే రోడ్డులో బైక్ దొంగతనం జరిగింది. పట్టణంలో దొంగలు సంచారంతో ప్రజలు హడలెత్తిపోతున్నారు.

## పట్టణ సిఐకి స్వాగతం పలికిన చిరు వ్యాపారులు సంఘం సభ్యులు



కుప్పం,/ జనవరి 10 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): కుప్పం పట్టణ నూతన సిఐగా పదవీ బాధ్యతలు స్వీకరించిన శంకరయ్యకు పట్టణానికి చెందిన చిరు వ్యాపారులు సంఘం సభ్యులు స్వాగతం పలికారు. శుక్రవారం కుప్పం పట్టణానికి చెందిన చిరు వ్యాపారులు సంఘం అధ్యక్షులు మంజునాథ్ ఆధ్వర్యంలో నూతన సిఐను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల నాలుగవ తేదీన కుప్పం పట్టణ నూతన సిఐగా శంకరయ్య పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మతీన్ షేక్, సురేష్, కరీం, ప్రవీణ్, యారబ్, అడ్డు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం పబ్లిక్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు




కుప్పం,/ జనవరి 10 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): కుప్పం పట్టణంలోని కుప్పం పబ్లిక్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్పర్సన్ శాంతా నాగరాజు హాజరయ్యారు. ఇందులో భాగంగా విద్యార్థులకు రంగవల్లి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమానాలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దమయంతి, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్.టి.ఐ. నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన డీఈవో కిష్టప్ప,తాసిల్దార్



పుట్టపర్తి / జనవరి10 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ 7 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకున్న శుభసందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు డిఇఓ కార్యాలయంలో జిల్లా అధికారి కిష్టప్ప మరియు శ్రీ సత్య సాయి జిల్లాపుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు తాసిల్దార్ నీలకంఠారెడ్డి చేతుల మీదుగా ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ పత్రిక 2025 నూతన క్యాలెండర్ ను జిల్లా ఇన్చార్జ్ షేక్షావలి ఆధ్వర్యంలో



ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, అధికారులకు, ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ పాఠకులకు, ప్రజా ప్రతినిధులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్.టి.ఐ.ఎక్స్. ప్రెస్. పత్రిక సంస్థలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పనిచేస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలుగాని, ప్రజా సమస్యలుగాని ఎప్పటికప్పుడు ప్రజల చెంతకు చేరవేయడం చాలా అభినందదాయకమని ఆర్టీఐ యాజమాన్యం, ఆర్టిఐ న్యూస్ రిపోర్టర్స్ ఇంకా అంచెలు అంచెలుగా ఎదిగి అధికారులకు ప్రజలకు మధ్య సత్సంబంధాలు పెంచుకోని ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ అదేవిధంగా ఆర్టిఐ యాజమాన్యానికి మరియు సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫర్ షేక్షవలి,రిపోర్టర్ షాహిద్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఐటి అభివృద్ధికి ఐకాన్ కేటీఆర్

**తప్పుడు కేసులు పెట్టి ఇబ్బంది గురి చేయాలని చూస్తున్నా కాంగ్రెస్ పార్టీ ఖబర్దార్**

**తెలంగాణ ఉద్యమ సమయంలో వారికి ఉన్న పదవులు విసిరికొట్టి రాజీనామా చేసి తెలంగాణను సాధించిన వ్యక్తి కెసిఆర్**

**రుద్రసముద్రం రామలింగం తెలంగాణ ఉద్యమకారుడు**



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి / జనవరి10 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):లితెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాకముందు ఎన్నో ఆటంకాలు ఎదురైనా సరే వాటిని తట్టుకొని నిలబడి వారికున్న పదవులు తెలంగాణ కన్నా గొప్పవైనవి కాదని పదవులను సైతం విసిరికొట్టి రాజీనామా చేసి తెలంగాణ తీసుకొచ్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు కెసిఆర్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని అన్నారు గత 15 ఏళ్ల కింద ఉన్న ఐటీ రంగాన్ని మొత్తం కూడా భారత దేశంలోనే ఒక అత్యున్నత స్థానంలో నిలిపిన నిజమైన నాయకుడు కేటీఆర్ హైదరాబాదులో ఐటీ ని పరుగులు పెట్టించిన మంత్రి అని ఆయన గుర్తు చేశారు యువతకు అనేక అవకాశాలు సృష్టించి పెట్టుబడులును తీసుకొచ్చిన నాయకుడు కేటీఆర్ అలాంటి కేటీఆర్ ని పట్టుకొని ఈరోజు మీరు చేస్తున్న చిల్లర ప్రయత్నాలకు లొంగే నాయకుడు కాదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి రేవంత్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలు మాని తెలంగాణ రైతాంగం పై రైతు రుణమాఫీ పై గురుకులాలపై మీరు ఇచ్చిన హామీలపై కసరత్తు రోజువారీగా చేసి పేద ప్రజలకు సాయం చేయాలని హితువు పలికారు అలాగే ఆరోగ్యశ్రీ కింద సేవలు నిలిపివేశారు వెంటనే వాటిని కొనసాగించాలని డిమాండ్ చేశారు అధికారంలోకి రాకన్న మొదలు అడ్డగోలుగా హామీలు ఇచ్చి నేడు నిట్ట నిలువునా పేద ప్రజల హృద యాలను కొల్లగొడుతున్న మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోవు రోజుల్లో ఇదే తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు మీ పార్టీ మా నాయకులపై ఎన్ని కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదు మీరు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లపై నువ్వు సంవత్సరాలు మిమ్మలను ప్రశ్నిస్తూనే ఉంటామని ఆయన హెచ్చరించారు.

## తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పర్యటన వివరాలు



యర్రగొండపాలెం / జనవరి10 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):యర్రగొండపాలెం నియోజకవర్గం లో శనివారం పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పర్యటన వివరాలు.ఉదయం 9:30 గంటలకు పెద్దారవీడు మండలం తోకపల్లి గ్రామంలో గోకులం షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 10:30 గంటలకు యర్రగొండపాలెం మండలం మొగుళ్లపల్లి గ్రామంలో గోకులం షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు ఉదయం 11:30 గంటలకు త్రిపురాంతకం మండలం మేడపి గ్రామంలో గోకులం షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.కావున టీడీపీ కూటమి నాయకులు ఈ కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు.